తెలుగు జాతీయ దినపత్రిక

తెలంగాణ

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి:02 సంచిక :210 హైదరాబాద్: సంపాదకులు : గున్నాల అనిల్ రెడ్డి 13 బుధవారం నవంబర్ 2024 పేజీలు : 12 వెల:రూ.5/-

Published from : Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, and Bhadradri Kothagudem, , Vijayawada, Vishakapatnam, Kurnool, Anantapur




బిఆర్ఎస్ కుట్రలను

## సహించేది లేదు

కలెక్టర్‌పై భౌతిక దాడి దుర్మార్గపు చర్య

అభివృద్ధిని అడ్డుకోవడమే బిఆర్ఎస్ లక్ష్యం

అధికారం పోవడంతో ఉన్మాద చర్యలకు ప్రేరేపణ

మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరిక

హైదరాబాద్,నవంబర్12తెలుగు వెలుగు:

లగచర్ల ఘటన వెనక ఎవరున్నా వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు హెచ్చరించారు. దీనివెనక బిఆర్ఎస్ నేతల హస్తం ఉందని తెలుస్తోందని, ఎవరున్నా.. ఎంతటి వారున్నా వదిలేది లేదని మంత్రి స్పష్ట చేశారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సీఎల్పీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. అధికారం పోయిందనే ఆక్రోషంతో బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా అడ్డుకోవడం బీఆర్ఎస్ కు అలవాటుగా మారిందని విమర్శించారు. అభివృద్ధి అవరోధకులుగా బీఆర్ఎస్ నేతలు తయారయ్యారని ధ్వజమెత్తారు.

వివరాలు 2లో

న్యూఢిల్లీ, నవంబర్ 12 తెలుగు వెలుగు:

తెలంగాణ సీఎం రేవంత్ తనకు ఇష్టం వచ్చిన కంపెనీలకు అర్హత లేకున్నా టెండర్లు కట్టబెడుతన్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్ల అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అర్హత లేకపోయినా శోధా కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని చెప్పారు. రూ.1,137 కోట్లకు సంబంధించిన పనులు ఆ కంపెనీకి ఇచ్చారన్నారు. 2021-22లో శోధా కన్‌స్ట్రక్షన్ నికర ఆదాయం రూ.2.2 కోట్లు మాత్రమేనని, అలాంటి కంపెనీకి రూ.800 కోట్ల టెండర్లు ఎలా చేస్తుందని ప్రశ్నించారు.

వివరాలు 12లో

## అమృత్ టెండర్ల అవినీతిపై ఆధారాలున్నాయ్



- అర్హత లేకున్నా కంపెనీలకు కట్టబెడుతున్నారు
- కేంద్ర ప్రభుత్వ స్కీంలో అవినీతి జరుగుతుందో ప్రధాని ఏం చేస్తున్నట్లు
- త్వరలోనే పొంగులేటి, రేవంత్ రెడ్డి పదవులు పోతాయ్
- రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ చేపట్టాలి
- రేవంత్‌రెడ్డిపై కేంద్ర మంత్రికి ఫిర్యాదు చేశా

## నేడు ఝార్ఖండ్ తొలిదశ పోలింగ్

పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు నేడే ఓటింగ్

### వయనాడ్‌లో అదృష్టం పరీక్షించుకుంటున్న ప్రియాంక

న్యూఢిల్లీ,నవంబర్12తెలుగు వెలుగు:

రెండు రాష్ట్రాలతో పాటు, పలు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధం అయ్యింది. నేటినుంచే అంటే బుదవారం నవంబర్ 13న ఝార్ఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికల తొలదశ పోలింగ్ జరగనుంది. తొలి విడత ఎన్నికల ప్రచారం సోమవారం సాయంత్రం 6గంటలతో నిలిచిపోయింది. తొలి దశలో రాష్ట్రంలోని 43 స్థానాలకు పోలింగ్ జరగనుంది. 683 మంది అభ్యర్థుల భవితవ్యాన్ని 1.37 కోట్ల మంది ఓటర్లు నిర్ణయిస్తారు. 950 పోలింగ్ బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఓట్లు వేయనున్నారు. పోలింగ్ సిబ్బందిని హెలిడ్రాపింగ్ ద్వారా 194 పోలింగ్ కేంద్రాలకు తరలించారు. దీనితో పాటు, కర్ణాటకలోని 3 అసెంబ్లీ స్థానాలు, మధ్యప్రదేశ్‌లోని బుద్నీ, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలు, అస్సాంలోని 5 అసెంబ్లీ స్థానాలు, రాజస్థాన్‌లోని 7 అసెంబ్లీ స్థానాలు, కేరళలోని చెలక్కర అసెంబ్లీ స్థానం, వాయనాడ్ లోక్‌సభ స్థానాలకు కూడా ఎన్నికల ప్రచారం ముగిసింది. కేరళలోని వాయనాడ్ లోక్‌సభ, చెలక్కర అసెంబ్లీ స్థానాలకు ఇదేరోజు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీంతో ఎన్నికల ప్రచారానికి తెరపడింది. రెండు చోట్లా నవంబర్ 13న పోలింగ్ జరగనుంది. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాయనాడ్ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆమె ముందు ఎల్‌డీఎఫ్ సత్యన్ మొకేరిని అభ్యర్థిగా నిలబెట్టారు. నవ్య హరిదాస్‌ను బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగారు.



వివరాలు 2లో

## కులగణనలో 75 ప్రశ్నలు అవసరమా

ఇంత సంక్లిష్టంగా ప్రశ్నలు దేనికి

యాప్ రూపొందిస్తే..సులువయ్యేది కదా

సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ



హైదరాబాద్,నవంబర్12తెలుగు వెలుగు:

తెలంగాణలో కులగణన వివాదం కాకుండా సులభతరం చేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు.

వివరాలు 12లో

## కేసులను తప్పదోవ పట్టించే యత్నం

ఢిల్లీలో ఫిర్యాదులతో కెటిఆర్ హైడ్రామా

కాంగ్రెస్ అధిష్టానంతో భేటీ కానున్న రేవంత్



న్యూఢిల్లీ,నవంబర్12తెలుగు వెలుగు:

మొగుడిని కొట్టి మొగసాలకు ఎక్కిన చందంగా ఇప్పుడు కెటిఆర్ ఢిల్లీ మెట్లెక్కారు. బిజెపిపై నమ్మకం లేదంటూనే, అదే ప్రభుత్వానికి జఫిర్యాదులు మోసుకెళ్లారు. తమ హయాంలో జరిగిన అవినీతిపై ఓ వైపు విచారణ సాగుతోంది. వాటికి సమాధానం ఇవ్వడం లేదు. కానీ పదకొండు నెలల రేవంత్ రెడ్డి పాలనలో మాత్రం తెలంగాణ ఆగమైందని ఆయన వలపోస్తున్నారు. ఈక్రమంలో ఢిల్లీకి వెళ్ల అమృత్ పథకంలో అక్రమాలు జరిగాయని ఫిర్యాదుచేశారు.

వివరాలు 2లో

## పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దాలి

యువత ఈ సవాల్ ను స్వీకరించాలి

కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపు



హైదరాబాద్,నవంబర్12తెలుగు వెలుగు:

పాతికేళ్లలో భారత్‌ను విశ్వగురుగా తీర్చిదిద్దే సవాల్‌ను స్వీకరించాలని, యువత ఈ దిశగా కృషిచేయాలని కేంద్ర మంత్రి జి. కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రీయ విద్యాలయాలు శక్తివంతమైన మినీ ఇండియా లాంటివని, ప్రతీ పాఠశాల భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతిబింబంగా నిలుస్తుందని కిషన్‌రెడ్డి అన్నారు.

వివరాలు 2లో

నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారీపై

## నజర్

కఠిన చర్యలకు ఉపక్రమించిన వైద్యారోగ్యశాఖ

అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

అధికారులను ఆదేశించిన మంత్రి దామోదర

హైదరాబాద్,నవంబర్12తెలుగు వెలుగు:

నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారు చేసే ముఠా ఆటకట్టించేందుకు తెలంగాణ ఆరోగ్య శాఖ సిద్ధమైంది. వాటిని అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులను ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఆదేశించారు. ఫార్మా ఇండస్ట్రీస్, డ్రగ్ మ్యానుఫాక్చరింగ్ యూనిట్స్, మెడికల్ హాల్స్, ఫార్మసీలలో మరింత విస్తృతంగా తనిఖీలు చేయాలని ఆయన సూచించారు.

వివరాలు 12లో



రైతుల ఇష్ట ప్రకారమే

## భూసేకరణ జరగాలి

గ్రామాలల్లో పోలీసులను మోహరించడం దారుణం : ఈటల రాజేందర్

హైదరాబాద్, నవంబర్ 12 తెలుగు వెలుగు:

భూసేకరణ రైతుల ఇష్టప్రకారం జరగాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కలెక్టర్, అధికారులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, అయితే రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని వెల్లడించారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు.



వివరాలు 2లో

ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం రైతులతో

## ఆడుకుంటుంది

ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్

హైదరాబాద్, నవంబర్ 12 తెలుగు వెలుగు:

పత్తి, వరి ధాన్యం కొనుగోలు విషయంలో రైతులతో కాంగ్రెస్ ప్రభుత్వం ఆడుకుంటున్నది. సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేస్తున్నట్లు డ్రామాలు ఆడుతున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు.



వివరాలు 2లో

తెలుగు-వెలుగు

# సంపాదకీయం

## బజారుభాషపై తిరగబడాల్సిందే !

రాజకీయ నాయకులు ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. దిగజారుడు భాషను ప్రయోగించి, రాజకీయాలను పూర్తిగా కలుషితం చేస్తున్నారు. ఎప్పుడు ఎలా మాట్లాడాలన్న హుందాతనం లేకుండా పోయింది. బహిరంగ సభల్లోనూ బజారు భాష వాడుతున్నారు. వాడూ,వీడూ..లుచ్చా లఫంగా లాంటి పదాలు ఉపయోగిస్తున్నారు. వారే కాకుండా వారి అనుచరగణం కూడా సోషల్ మీడియా వేదికగా జుగుప్సాకరంగా వ్యవహరిస్తుననారు. హద్దూపద్దూ లేకుండా పోతోంది. ఈ క్రమంలో ప్రజలు ఇలాంటి వారిపై తిరగబడాలి. అలా మాట్లాడుతున్నప్పుడు ఎవ్వరైనా సరే నిలదీయం నేర్చుకోవాలి. పరస్పర విమర్శలతో ప్రజలను, సమస్యలను పక్కదారి పట్టించే కొత్త ఎత్తుగడ నేర్చుకున్నారు. తమ అవినీతి బయటపడకుండా చూసుకుంటున్నారు. గత పదేళ్ల కెసిఆర్ కుటుంబ పాలనలో ఎన్నో అవినీతి అక్రమాలు జోరుగా సాగాయి. ప్రజాధనం లూటీ అయ్యింది. విచారణు సాగుతున్నాయి. ఇందులో ఏ ఒక్కదానికీ సమాధానం లేదు. కానీ కెటిఆర్ లాంటి వారు బజారుభాషతో విమర్శలు గుప్పిస్తున్నారు. అవినీతి అంటూ రంకెలు వేస్తున్నారు. తానేమీ తక్కువ కాదన్నట్లుగా సిఎం రేవంత్ కూడా అలాంటి భాషనే వాడుతున్నారు. ఇలా ఎవరు వాడినా తప్పే. ఎపిలో జగన్ కూడా అలాగే అలవాటు చేసుకున్నారు. ఐదేళ్లపాటు కెసిఆర్ బాటలో రాష్ట్రాన్ని లూటీ చేశారు. అభివృద్ధిని పక్కన పెట్టి ప్రజల సొమ్ముతో సోకులు చేసుకున్నారు. ఇకపోతే ఈ రెండు పార్టీలకు చెందిన సోషల్ మీడియా ఉన్మాదులు మరింతగా రెచ్చిపోతున్నా. నాగరిక సమాజం ఆమోదించని విధంగా భాషతో విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే తల్లీచెల్లికి తేడా లేకుండా విమర్శలకు దిగుతున్నారు. అంతెందుకు జగన్ సొంత చెల్లెలు షర్మిలను లక్ష్యంగాచేసుకుని వైసిపి సోషల్ మీడియా దుర్మార్గులు చేస్తున్న కామెంట్లు చూస్తే..అలాంటి వారిని బహిరంగంగా ఉరితీయడమే సరైనదన్న భావన వస్తోంది. ప్రముఖుల ఇళ్లలోని ఆడవాళ్లను దూషించడానికి కూడా వెనకాడడం లేదు. జగన్ అధికారం లో ఉన్నా, విపక్షంలో ఉన్నా ఇదేతీరు కొనసాగుతోంది. ఉచ్చనీచాలు మరచి మహిళలను దారుణంగా కించపరుస్తున్న తీరుతో ఇప్పుడు ఎపిలో పోలీసులు కేసులు పెట్టి దొంగలను పట్టుకునే పనిలో పడ్డారు. జగన్ హయాంలో కావచ్చు, కెసిఆర్ హయాంలో కావచ్చు...అప్పుడు పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఇప్పుడు ఎపిలోకూటమి, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అదే బరితెగింపు కొనసాగింది. దీతో ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసు ఉన్నతాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీకి చెందిన సోషల్ మీడియా ఉన్మాదులపై వేట మొదలైంది. ఐదేళ్ల తన పాలనలో చేసిన దుర్మార్గాలను మరచిపోయి జగన్ ఇప్పుడు నీతి వ్యాఖ్యలు వల్లెవేస్తున్నారు. తెలంగాణలో కూడా సోషల్ మీడియాలో అసంబద్ధ ప్రచరాలపై ప్రభుత్వం కఠినంగానే ఉంటోంది. నిజానికి పార్టీలు ఏవైనా, వ్యక్తులు ఎవరైనా బజారుభాష మాట్లాడితే ముందుగా ప్రజలు నిలదీయాలి. కేసులు పెట్టాలి. అలా మాట్లాడిన వారిని బొక్కలో తోసేదాకా పోరాడాలి. ప్రభుత్వంలో ఉన్నవారు సైతం హుందాగా సంయమనంతో ఉండాలి. భాషను దుర్వినియోగం చేయడం సరికాదు. ఇకపోతే సోషల్ మీడియా వ్యవహారం ఇప్పుడు ఎపిని కుదిపేస్తోంది. ఇంతకాలం ఓపిక పట్టిన కూటమి ప్రభుత్వం మేల్కొంది, మెల్లాగా దగుల్బాజీ పనులు చేస్తున్న వారిని గుర్తించి కేసులు పెడుతోంది. వైసీపీ సోషల్ మీడియా పూర్వ ఇన్‌చార్జి సజ్జల భార్గవ్ రెడ్డి మంగళవారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. గుడివాడ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోరారు. సీఎం చంద్రబాబు, కుటుంబ సభ్యులపై సామాజిక మాధ్యమంలో అభ్యంతరకర పోస్టులు పెట్టారని,సజ్జల భార్గవ్

రెడ్డి ఆదేశాలతో ఆ పోస్టులు పెట్టానని విచారణలో ఖాజాబాబా వెల్లడించారు. ఇకపోతే మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సొంతగడ్డ పులివెందులలో పోలీసులు వైసీపీ సోషల్ మీడియా సైకోల తీగలాగు తున్నారు. పోలీసులు వరుసగా వైసీపీ నేతలపై కేసులు నమోదు చేస్తున్నారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పీఏ రాఘవరెడ్డితో పాటు వైసీపీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్‌లపై ఎస్సీ, ఎస్టీ కేసులను పోలీసులు నమోదు చేశారు. నిందితులు ఇద్దరి కోసం పోలీసు బృందాలు గాలిస్తున్నాయి. ఇప్పటికే సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డిలపై పులివెందుల పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశారు. మరోవైపు ప్రభుత్వ ఆదేశాల మేరకు వైసీపీ సైకో ఫ్యాక్టరీపై ఉక్కుపాదం మోపేందుకు ఏపీ పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందుకోసం సైబర్ నిపుణులతో స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వ పెద్దలు, మహిళా మంత్రులు, వారి కుటుంబ సభ్యులపై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టే వారిపై ప్రత్యేక నిఘా పెట్టారు. ఫేక్ ఐడీలతో పోస్టులు పెట్టినా గుర్తించి పట్టుకునే విధంగా సాంకేతికతను వియోగిస్తున్నారు. అందుకు సంబంధించిన ప్రత్యేక టీమ్‌లను రంగంలోకి దింపారు. జిల్లాలోని రాజకీయ పార్టీలు, సామాజిక వర్గాలకు చెందిన సోషల్ మీడియా గ్రూపులపై నిరంతరం నిఘా ఏర్పాటు చేశారు. ఇప్పటికే తప్పుడు ప్రచారం చేసిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, సానుభూతిపరు లను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ వర్రా రవీంద్రరెడ్డిని పోలీసులు మంగళవారం ఉదయం 5 గంటలకు కడప రెండో అదనపు మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం రవీందర్‌రెడ్డికి జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు. ఇవన్నీ ప్రస్తుతం కనిపిస్తున్న కేసులు. ఇక విదేశాల నుంచి తెలంగాణ నేతలపై పోస్టులు పెడుతున్న సంఘటనలు ఉన్నాయి. వీరిని కూడా బోనెక్కిస్తే తప్ప మార్గం లేదు. బజారు భాషను వాడినా, సోషల్ మీడియా వేదికగా ఇష్టం వచ్చినట్లుగా పోస్టులు పెట్టినా కఠిన చర్యలు తీసుకుంటేనే పరిస్థితి అదుపులోకి రాగలదు.

# నేడు జార్ఖండ్ తొలిదశ పోలింగ్

మొదటిపేజీ తరువాయి

వాయనాడ్‌లో ఎన్నికల ప్రచారం చివరి రోజున ప్రియాంక గాంధీ సుడిగాలి పర్యటన నిర్వహించారు. 35 సంవత్సరాలుగా ప్రచారం చేస్తున్నానని, అయితే ఇది తన జీవితంలో అత్యంత సంతోషకరమైన ప్రచారమని ప్రియాంక అన్నారు. వయనాడ్‌లో ఎక్కడికి వెళ్లినా, తనకు అపారమైన ప్రేమ లభించిందని, ప్రచారమంతా ప్రజల ప్రేమ తనలో శక్తిని నింపిందన్నారు. కేరళవాసుల గొంతుకగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించడం గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ప్రియాంక అన్నారు. కలిసిన ప్రతి వ్యక్తి తనకు స్ఫూర్తినిచ్చారని, వాయనాడ్‌లో భారతదేశ సౌందర్యాన్ని చూశానన్నారు. మా అన్నయ్యను విడిచిపెట్టడం బాధగా ఉన్నప్పటికీ, అంకితభావంతో వాయనాడ్ ప్రజల కోసం పోరాడటానికి ఇక్కడకు వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు ప్రియాంక.కర్ణాటకలోని షిగ్గావ్, చన్నపట్న, సండూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం ముగిసింది. షిగ్గాంలో 8 మంది, చన్నపట్నంలో 31 మంది, సండూర్‌లో 6 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. షిగ్గావ్ నుంచి మాజీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై కుమారుడు భరత్‌ను బీజేపీ పోటీకి దింపింది. కాంగ్రెస్ అభ్యర్థి యాసిర్ అహ్మద్ ఖాన్ పఠాన్ పై భరత్ పోటీ చేస్తున్నారు. సండూర్‌లో బంగారు హనుమంత్‌ను బీజేపీ అభ్యర్థిగా నిలబెట్టింది. ఆయన కాంగ్రెస్‌కు చెందిన అన్నపూర్ణతో తలపడుతున్నారు. అదే సమయంలో ఎన్డీయే మిత్రపక్షం జేడీఎస్ చన్నపట్నం నుంచి నిఖిల్ కుమారస్వామిని బరిలోకి దింపింది. ఆయన కాంగ్రెస్ సీనియర్ నేత సీపీ యోగీశ్వర్‌తో తలపడనున్నారు. ఇకపోతే బుధవారమే నవంబర్ 13న మధ్యప్రదేశ్‌లోని బుధ్ని, విజయ్‌పూర్ అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. దీనికి సంబంధించిన ఎన్నికల ప్రచారాన్ని సోమవారం సాయంత్రం 6 గంటలకు నిలిపివేశారు. విదిశా మాజీ ఎంపీ రమాకాంత్ భార్గవను బుధ్నీ నుంచి బీజేపీ పోటీకి దింపింది. ఆయన ముందు కాంగ్రెస్ మాజీ మంత్రి రాజ్‌కుమార్ పటేల్ ఉన్నారు. విజయ్‌పూర్‌లో బీజేపీ అభ్యర్థి రాంనివాస్ రావత్ కాంగ్రెస్ సీనియర్ నేత ముఖేష్ మల్హోత్రాతో తలపడుతున్నారు. నవంబర్ 13న అస్సాంలోని 5 స్థానాలకు ఉప ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం సాయంత్రంతో వీటిలో ప్రచారం నిలిచిపోయింది. ఉప ఎన్నికలు జరగనున్న స్థానాలు ధోలై (రిజర్వ్‌డ్), సిడ్లీ (రిజర్వ్‌డ్), బెహలి, బొంగైగావ్ మరియు సంగురి. ఈ స్థానాలకు మొత్తం 34 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ధుబ్రీ ఎంపీ రకీబుల్ హుస్సేన్ కుమారుడు తంజీల్‌ను సంగురి స్థానానికి కాంగ్రెస్ పోటీ చేసింది. ఆయన కంటే ముందు డిప్లో రంజన్ శర్మకు బీజేపీ టిక్కెట్టు ఇచ్చింది. రాజస్థాన్‌లోని ఏడు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ నున్నాయి. సోమవారం సాయంత్రంతో అయా నియోజకవర్గాల్లో ప్రచారం నిలిచిపోయింది. ఝుంఝును, దౌసా, ఖిన్వసర్, డియోలి-ఉనియారా, సాలంబెర్, చౌరాసి మరియు రామ్‌గఢ్ ఎన్నికలు జరగనున్న స్థానాలు. ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 126 ప్రకారం, ఎన్నికల ప్రచారం ముగిసిన తర్వాత, నిశ్శబ్ద సమయంలో, అభ్యర్థులు, వారి మద్దతుదారులు ఇంటింటికీ వెళ్లి మాత్రమే, ఓటు వేయమని ఓటర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు. మొత్తంగా ఈ ఎన్నికలు అటు బిజెపికి, ఇటు కాంగ్రెస్ కూటమికి పరీక్ష లాంటివే.

# కేసులను తప్పుదోవ పట్టించే యత్నం

గతంలో ప్రధాని స్వయంగా కాళేశ్వరం కెసిఆర్‌కు ఎటిఎంలాగా మారిందని ప్రధాని స్వయంగా ఆరోపించారు. బిజెపి నేతలు కూడా ఆరోపించారు. వీటిని తిప్పికొట్టడం మినహా బిఆర్‌ఎస్ చేసిందేమీ లేదు. ఇప్పుడు కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా రేసింగ్ తదిరాల్లో అవినీతి గుప్పుమంది. మొత్తంగా ఇన్ని రోజులు తెలంగాణకే పరిమితమైన కుంభకోణాల రాజకీయం ఇప్పుడు ఢిల్లీ చేరింది. తెలంగాణకు చెందిన కీలకమైన ముగ్గురు వ్యక్తులు హస్తినలో మకాం వేసారు. ఎవరి పనుల మీద వారు ఢిల్లీ వెళ్లినా రాజకీయ కోణంలో కొంత ఆసక్తి కలుగుతోంది. రాజకీయం ఎప్పుడు ఎలాంటి మలుపు తీసుకుంటుందో చెప్పలేం. ఇప్పటికే రేవంత్ సర్కారుపై కేటీఆర్ ఫిర్యాదు చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి హస్తిన వెళ్లారు. మరోవైపు గవర్నర్ ఢిల్లీ పర్యటన అనేక చర్చలకు దారి తీస్తోంది. అమృత్ పథకంలో భారీ స్కామ్ జరిగిందని ఆరోపిస్తూ వస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్రమంత్రికి ఖట్టర్‌కు ఫిర్యాదు చేశారు. టెండర్లు రద్దు చేసి వెంటనే ఈ విషయంపై విచారణ చేపట్టాలని సూచించారు. రేవంత్ రెడ్డి భావమరిది సృజన్ రెడ్డికి ఈ టెండర్లు అక్రమంగా కట్టబెట్టారని కేటీఆర్ ఆరోపిస్తున్నారు. ఇవే కాకుండా మరిన్ని కుంభకోణాలు రాబోతున్నాయని టీజర్ కూడా ఇచ్చేశారు. సీరియల్ మాదిరి అన్ని శాఖల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలను జాతీయ స్థాయిలోనే ఎండగడతామని ఎన్నిసార్లు అయినా ఢిల్లీ వస్తామని అన్నారు. కేటీఆర్ ఢిల్లీ వెళ్లి హడావిడి చేస్తున్న సమయంలోలోనే సీఎం రేవంత్ రెడ్డి కూడా మగంళవారం ఢిల్లీ పర్యటన ఆసక్తిని రేపుతోంది. దీపావళి తర్వాత మంత్రివర్గ విస్తరణ ఉంటుందని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తున్నారు. ఈ అంశంపై పార్టీలో చాలా పెద్ద చర్చ జరుగుతోంది. మరోవైపు త్వరలోనే ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఈ అభ్యర్థులను కూడా ఖరారు చేయాల్సి ఉంది. వీటితోపాటు ఈ మధ్య కాలంలో రేవంత్ రెడ్డిపై ప్రతిపక్షం బీఆర్‌ఎస్ తీవ్ర ఆరోపణలు చేస్తూ వస్తోంది. ఇప్పుడు ఏకంగా కేంద్రమంత్రులకే ఫిర్యాదులు కూడా చేసింది. ఇన్ని అంశాలు ప్రచారంలో ఉండగా ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లడం ఆసక్తిని కలిగిస్తోంది. కేవలం అధిష్టానం పెద్దలను కలవడానికే ఢిల్లీకి వస్తున్నారని అందరికీ తెలిసిందే. ఈ మధ్య మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రేవంత్ ఆ విషయంలో కాంగ్రెస్ అధిష్టానానికి ఏమైనా ఫీడ్ బ్యాక్ ఇచ్చే అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి, ప్రతిపక్ష ఎమ్మెల్యే కేటీఆర్ ఢిల్లీలో ఉండగానే తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ శర్మ ఢిల్లీ వెళ్లడం చర్చనీయాంశం అవుతోంది. ఫార్ములా ఈ- కార్ రేస్ కేసులో కీలక మలుపు తిరుగుతుందని కీలక వ్యక్తులను విచారించేం దుకు అనుమతి ఇవ్వాలని గవర్నర్‌కు దర్యాప్తు సంస్థలు విన్నవించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ఈ కేసులో కీలకంగా కేటీఆర్ పేరు వినిపిస్తోంది. ఈ విషయంపై ఇంకా గవర్నర్ ఎలాంటి అనుమతి ఇవ్వలేదు. ఈ అంశంపై క్లారిటీ కోసం ఢిల్లీ వెళ్లారా లేకుంటే సాధారణంగా వెళ్లారా అనే చర్చ జరుగుతోంది. మొత్తంగా రేవంత్‌పై ఆరోపణలతో తమ తప్పులను కప్పిపుచ్చుకునే భారీ యత్నాల్లో కెటిఆర్ ఉన్నారు. ఆయన ఢిల్లీ పెద్దల కాళ్లు పట్టుకోవడానికే వెళ్లారని మంత్రులు పొన్నం, పొంగులేటిలు ఇప్పటికే ఆరోపించారు.

## అమృత్ టెండర్ల అవినీతిపై
# ఆధారాలున్నాయ్

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెండర్లు రద్దు చేయాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. అమృత్ పథకం టెండర్లకు సంబంధించి వెబ్‌సైట్‌లో వివరాలు లేవని, కేంద్రం స్కీమ్‌లో అవినీతి జరిగితే ప్రధాని మోదీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్‌ఆర్ ట్యాక్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ స్వయంగా ఆరోపించారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ తన బావమరిదికి అమృతం పంచి.. కొడంగల్ ఫార్మాతో ప్రజలకు విషం ఇస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు అప్పగిస్తే అధికార దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు. తెలంగాణలో ఆర్‌ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఆర్‌ఆర్ అంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ట్యాక్స్ అని చెప్పారు. రాహుల్, కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రాష్ట్రంలో తప్పులు జరుగుతున్నాయని ఆధారాలతో వివరాలు ఇస్తున్నామని తెలిపారు. అల్లుడి కోసం కొడంగల్‌ను బలిపెట్టే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అందుకే కొడంగల్‌లో తిరుగుబాటు మొదలైందన్నారు. రుణమాఫీ, రైతుబంధుకు డబ్బులు లేవంటున్నారు. మహారాష్ట్రలో సిగ్గులేకుండా రూ.300 కోట్ల తెలంగాణ సొమ్ముతో ప్రకటనలు ఇచ్చారని విమర్శించారు. పొగులేటి కంపెనీకి రూ.4,300 కోట్ల పనులు అప్పగించారని చెప్పారు. రేవంత్ సర్కార్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సోనియా, చౌహాన్ సహా చాలా మంది పదవులు కోల్పోయారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి పదవులు కూడా పోతాయన్నారు.మేం ఢిల్లీకి వస్తే మీకెందుకు భయం అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము ఢిల్లీకి వస్తామని, దేశ ప్రజల దృష్టికి ప్రభుత్వ మోసాలను తీసుకొస్తామన్నారు. మీ ఆరోపణలపై మీకు నమ్మకం ఉంటే విచారణ జరిపించాలని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతిపై ఎప్పటికప్పుడు ఢిల్లీకి వచ్చి ఎండగడతానన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు డబ్బు వెళ్తున్నదని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈసీ సెక్యూరిటీ పెంచాలన్నారు. రాష్ట్రంలో వసూళ్లు, బెదిరింపులు పెరిగాయని చెప్పారు.

## రైతుల ఇష్ట ప్రకారమే
# భూసేకరణ జరగాలి

మొదటిపేజీ తరువాయి

గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీ కోసం భూములు సేకరించినప్పుడు ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించదని ఆయన గుర్తుచేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై దాడిని ఖండిస్తున్నామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. దుద్యాల ఘటన ఘటన వెనుక రాజకీయ కుట్ర ఉందని చెప్పారు. దాడి వెనుక ఎవరున్నా సహించేది లేదని చెప్పారు. ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

## పాతికేళ్లలో భారత్‌ను
# విశ్వగురుగా తీర్చిదిద్దాలి

మొదటిపేజీ తరువాయి

తిరుమలగిరి కేంద్రీయ విద్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన రాష్ట్రీయ ఏక్తా పర్వ్‌ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఏక్ భారత్ శ్రేష్ట్ కార్యక్రమం కింద భిన్న సంస్కృతులను ఏకం చేసే కృషి జరుగుతుందని చెప్పారు. రాష్ట్రీయ ఏక్తా పర్వ్ లాంటి కార్యక్రమాలు దేశాన్ని సాంస్కృతికంగా ఏకం చేయడానికి దోహదం చేస్తాయన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారటంలో యువత కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. 75 ఏళ్ల స్వాతంత్యం÷-ర అనంతరం కూడా దేశంలో సాంస్కృతిక సమగ్రత పటిష్ఠంగా ఉందన్నారు. దేశ యువశక్తిని నైపుణ్యాలతో సుసంపన్నం చేయడానికి ఇలాంటి ఉత్సవాలు దోహదపడతాయన్నారు. దేశంలోని 25 రాష్ట్రాలకు చెందిన సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించే కళలు, ఆచార వ్యహారాలను ప్రతిబింబించే స్టాళ్లను ఆయా రాష్ట్రాల విద్యార్థులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి సంజయ్‌కుమార్, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమిషనర్ నిధి పాండే, హైదరాబాద్ రీజన్ కేంద్రీయ విద్యాలయ సంఘటన్ సహాయ కమిషనర్ మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం రైతులతో
# ఆడుకుంటుంది

మొదటిపేజీ తరువాయి

మంగళవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. కొనుగోళ్లు జరపకుండా పథకం ప్రకారం రైతులను దళారీలకు, మిల్లర్లకు వదిలేశారని విమర్శించారు. దీని వెనుక వందల కోట్ల అవినీతి జరిగింది. ప్రభుత్వంలో మంత్రులు దళారులు, మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారని మండిపడ్డారు. పదేళ్ల కాలంలో కేసీఆర్ పండిన ప్రతి గింజను కొన్నారు. నల్గొండ జిల్లా మంత్రి రైతుల వద్ద ధాన్యం కొనకుండా అధికారులను బెదిరించారు. జిల్లా మంత్రి దళారులతో కుమ్మక్కై వందల కోట్లు వసూలు చేశారన్నారు. 2014 కు ముందు రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మళ్లీ వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఎందుకు దోపిడీకి గురి అవుతున్నారో సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటి వరకు ఒక్క గింజ సన్న వడ్లు ప్రభుత్వం కొనలేదని, సమాధానం చెప్పడానికి అధికారులు భయపడుతున్నారని తెలిపారు. ప్రజలు మర్చిపోయారు అంటున్న కేసీఆర్‌ను చూసి రేవంత్ రెడ్డికి ఎందుకు భయం అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ప్రజల తిరుగుబాటు మొదలయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని వాడుకుని రేవంత్ రెడ్డి సీఎం అయ్యారు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు రేవంత్ రెడ్డిని చూసి భయపడుతున్నారని చెప్పారు. కలెక్టర్ మాపైన దాడి జరగలేదని చెప్పారు. ప్రభుత్వం కేసులు ఎందుకు పెడుతున్నదని ప్రశ్నించారు. రాష్ట్రంలో మేధావులు కొడంగల్‌కు వెళ్లి రావాలని హితవు పలికారు. కొడంగల్ నియోజకవర్గంలో అధికారులను అడ్డుకోవాలని బీఆర్‌ఎస్ పిలుపు ఇవ్వలేదని స్పష్టం చేశారు. ఢిల్లీకి 25 సార్లు సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్లి ఎవరి కాళ్లు మొక్కారో ప్రజలకు తెలుసన్నారు. కేటీఆర్ ఢిల్లికి వెళ్లింది కాంగ్రెస్, బీజేపీ పార్టీల బండారం బయటపెట్టడానికి అని పేర్కొన్నారు. ఎవిడెన్స్ కోసం బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. దానికి మాజీ ఎమ్మెల్యేలు సమాధానం ఇస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అవినీతిపై బండి సంజయ్, కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రిపై జరిగిన ఈడీ రైడ్స్ ను ఎందుకు బయటపెట్టలేదు? కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రేవంత్ రెడ్డి వీపు పగలగొట్టడం ఖాయమన్నారు.

## బిఆర్‌ఎస్ కుట్రలను
# సహించేది లేదు

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏ రోజు ఈ విధంగా వ్యవహరించలేదని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రగతికి పరిశ్రమలు ఎంతో ముఖ్యమని.. ఇందులో భాగంగానే ప్రభుత్వం పరిశ్రమలను ఏర్పాటు చేస్తుంటే బీఆర్‌ఎస్ అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకం ప్రకారమే కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించమని తేల్చి చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనపై కచ్చితంగా సమగ్ర విచారణ చేస్తామని చెప్పారు. కలెక్టర్‌పై దాడి ఘటనలో కుట్రదారులెవరు.. తప్పుదోవ పట్టించి కలెక్టర్‌ను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై సమగ్ర విచారణ జరిపిస్తామని స్పష్టం చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరూ ప్రయత్నించినా చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులు, ప్రజలకు ఏమైనా అభ్యంతరం ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో చెప్పొచ్చని.. ఇలా అధికారులపై భౌతికి దాడులకు పాల్పడటం సరికాదని హితవు పలికారు. సమస్యలపై ప్రజాస్వామిక పద్ధతిలో ముందుకెళ్తున్నామన్నారు. రైతులను సభాస్థలికి రాకుండా కొందరు అడ్డగించారని.. దీంతో రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ వెళ్లాడని.. ఈ క్రమంలోనే పథకం ప్రకారం అధికారులపై దాడి చేశారని చెప్పారు. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించమని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు.

## ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి పని చేసి

# జిల్లా అభివృద్ధికి కృషి చేద్దాం

**దిశా చైర్మన్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 తెలుగు వెలుగు :**




ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పని చేసి వికారాబాద్ జిల్లా అభివృద్ధికి కృషి చేద్దామని దిశ చైర్మన్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం చైర్మన్ కొండ విశ్వేశ్వర్ అధ్యక్షతన జరిగింది. దిశ వైస్ చైర్మన్ డి.కే.అరుణ , జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, చేవెళ్ల, తాండూర్ శాసన సభ్యులు కాలే యాదయ్య, మనోహర్ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్ లతో కలిసి చైర్మన్ కేంద్ర ప్రభుత్వం నుండి వివిధ శాఖలకు వచ్చే నిధులకు సంబంధించిన అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు నిశ్వర్ధపరంగా పనిచేస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం వేలాది కోట్ల రూపాయలను ఇవ్వడం జరుగుతుందని, కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని చైర్మన్ సూచించారు.దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను 3 మాసాలకు సమీక్షించుకోవలసిన అవసరం వుందని ఆయన పేర్కొన్నారు.

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలతో పాటు స్వచ్ఛ భారత్ కింద బాత్ రూమ్ లకు ప్రాధాన్యత కల్పిస్తూ కొత్త వాటికి ప్రతిపాదనలు ఇవ్వకుండా మరమ్మతులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన సూచించారు.ఉజ్వల పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిల్లోని పనులు చేపట్టాలని సూచించారు.పర్యాటక కేంద్ర అభివృద్ధికి 100 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఇందులో భాగంగా అమృత్ పథకం కింద రైల్వే స్టేషన్ కు సంబంధించిన పనులకు కొంత నిదులను కేటాయించి అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. వ్యవసాయ, ఉద్యానవన, పట్టు పరిశ్రమ రంగాల్లో కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని చైర్మన్ సూచించారు.కేంద్ర ప్రభుత్వం వివిధ శాఖలకు మంజూరు చేసిన నిధుల వివరాలు అదేవిధంగా ప్రతి బ్యాంక్ కు నిర్దేశించిన లక్ష్యాల వివరాలతో దిశ సమావేశానికి అధికారులు హాజరు కావాలని చైర్మన్ ఆదేశించారు. బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలను




తప్పనిసరిగా అమలు చేసేలా చూడాలని ఆయన బ్యాంకర్లకు సూచించారు.బోర్లు వేసి వాటిని మూసివేయక పోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, వాటిని అరికట్టేందుకు నీరు పడకుండడంతో వదిలివేసిన బోర్లను వెంటనే పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ భారత్ కింద నిర్మాణాలు చేపట్టిన మరుగుదొడ్ల నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ లను వివరాలను అడిగి తెలుకున్నారు.అంగన్వాడీ కి పక్కా భవనాలు వుండేలా చర్యలు తీసుకోవాలని దిశ వైస్ చైర్మన్ డి.కే.అరుణ సూచించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన అంగన్వాడీ భవనాలు పూర్తి చేయాలని ఆమె తెలిపారు. పోషణ అభియాన్ కిందఅంగన్వాడీలో గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పోషక ఆహారంతో పాటు బాలామృతాని అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో భాగంగా పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి, ఉపాధి హామీ, విద్యుత్ , మిషన్ భగీరథ, జాతీయ రహదారులు, భూగర్భ జలాలు తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, నామినేటెడ్ సభ్యులు వడ్ల నందు, రాజశేఖర్, జానకిరామ్, లలిత, మున్సిపల్ కమిషనర్లు జాకీర్ అహ్మద్, వెంకటయ్య, విక్రమ సింహ్మా రెడ్డి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన

# బిజెపి నాయకులు

**తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 12**

వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లతో కుమ్మక్కై రైతులను హరిగోశపెడుతున్నదని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి తీవ్రంగా ఆరోపించారు బిజెపి నాయకులు కార్యకర్తలతో కలిసి కూసుమంచి మండలం పాలేరులోని దాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆయన ధాన్యం కాంటాల కోసం వెయిట్ చేస్తున్న రైతులను పరామర్శించారు ఈ సందర్భంగా రైతులు కాంటా పూర్తి అయిన తర్వాత ట్రక్ చిట్ ఇవ్వడంలేదని శ్రీధర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఆయన ఐకెపి వ్యవసాయ అధికారులను ఈ విషయమే నిలదీశారు ఐకెపి సిబ్బంది మేము ట్రక్ చిట్ లను మిల్లర్కు ఇస్తున్నామని రైతులకు ఇవ్వడం లేదని చెప్పగా శ్రీధర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్రమంతా ఇదే పరిస్థితి నెలకొని ఉన్నదని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వడ్లకు 2320 రూపాయలు మద్దతు ధర ఇచ్చి హమాలీ గోనెసంచులు స్తుతినిపోస ట్రాన్స్పోర్ట్ కొనుగోలు కేంద్రం యొక్క ఏజెన్సీకి కమిషన్ ఇస్తున్నప్పటికీ కూడా రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వర్షం పడ్డ చందంగా వ్యవహరిస్తున్నదని సాక్షాత్తు మంత్రి నేతృత్వం వహిస్తున్న నియోజకవర్గం లోని తూకం పూర్తయిన తర్వాత ట్రక్ చిట్ ను ఎందుకు ఇవ్వడం లేదో మంత్రి శ్రీనివాస్ రెడ్డి చెప్పాలని శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు అన్యాయం చేస్తే బిజెపి సహించదని వెంటనే దిద్దుబాటు చర్యలు ప్రారంభించక పోతే బిజెపి ఆధ్వర్యంలో ఉద్యమ బాట పడతామని కొండపల్లి శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు బిజెపి పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి బిజెపి జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం హాటియా నాయక్ బిజెపి మండల అధ్యక్షులు బజ్జూరు మల్లారెడ్డి పాగర్తి సుధాకర్ బొడ్డుపల్లి ప్రసాద్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి రాథోడ్ దాసరి వెంకటేశ్వర్లు పొన్నం ఉపేందర్ నాయుడు నల్లమాస్ శ్రీనివాస్ %జ%. నరేష్ మట్టి రాములు గుండ ఉపేందర్ రెడ్డి చెరుకుపల్లి వెంకటేష్ దారి మల్ల ఉపేందర్ లంక పెల్లి సాగర్ కోరుట్ల వీరన్న



# అదనపు కలెక్టర్ ను కలసిన ఎమ్మెల్యే

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పై అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కలిశారు. సంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు చర్చించారు. ...ధాన్యం కొనుగోలు విషయంలో నిర్లక్ష్యం తగదని ధాన్యం కొనుగోలుకు రైతులకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లను చేయాలని అదనపు కలెక్టర్ ను ఎమ్మెల్యే కోరారు... సంగారెడ్డి పోతిరెడ్డిపల్లి చౌరస్తా వద్ద బస్ షెల్టర్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ,బస్సుల కోసం రోడ్డుపైనే పడిగాపులు కస్తున్నారని వెంటనే షెల్టర్ , మూత్రశాలు ఏర్పాటు చేయాలని కోరారు. ....




# ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద విజయవంతంగా పూర్తి చేసిన సత్యమేవ జయతే మహా పిరమిడ్ ధ్యాన ధర్నా

**బీసీవై పార్టీ సంగారెడ్డిజిల్లా ఇంచార్జ్ న్యాయవాది**

**కోవూరి సత్యనారాయణ గౌడ్.**

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి -సదాశివపేట)**

ఢిల్లీ : జంతర్ మంతర్ వద్ద సత్యమేవ జయతే మహా పిరమిడ్ ధ్యాన ధర్నాను విజయవంతంగా పూర్తి చేసిన- బిసివై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్, ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ డిమాండ్లను వెంటనే అమలు చేయాలని స్వాతంత్ర సమరయోధుల నినాదాలను చేస్తూ సత్యమేవ జయతే మహా పిరమిడ్ ధ్యాన ధర్నాను చేస్తుండగా ధర్నా చౌక్ నుండి స్పెషల్ డిపార్ట్మెంట్ పోలీస్ జితేందర్ గారు ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగులయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్ డిమాండ్ల వ్రాతపూర్వకమైన పత్రాలను ప్రధానమంత్రి మోడీ గారి దృష్టికి, హెూం శాఖ మంత్రి అమిత్ షా గారి దృష్టికి, లోక్ సభ స్పీకర్ హెూమ్ బిర్లా గారి దృష్టికి మరియు ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా ద్రౌపతి మురుము గారి దృష్టికి తీసుకెళ్లి రిసీవ్డ్ పత్రాల అక్నాలెజ్మెంట్లను తిరిగి తీసుకొచ్చి ఇచ్చారని ఇట్టి విషయంలో స్వతంత్ర సమరయోధులకు న్యాయం జరుగుతుందని తెలియజేశారు. ఈ సందర్భంలో పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు లేనిది మనకు ఎక్కడిది ఈ స్వేచ్ఛ స్వతంత్రాలు అని కొనియాడుతూ స్వాతంత్ర సమరయోధులను గౌరవించి వారి యొక్క డిమాండ్లను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు లేనియెడల కాంటెస్టెడ్ ఎంపీలతో ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఈ యొక్క సత్యమేవ జయతే మహా పిరమిడ్ ధ్యాన ధర్నా కార్యక్రమంలో మహిళా సంఘాల చైర్పర్సన్ నిర్మల రాణి, బోధన్ పిరమిడ్ మాస్టర్ సాయిలు, పి ఎస్ ఎస్ ఎమ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.సంగమేశ్వర్, యువజన సంఘాల నాయకులు శ్రీకాంత్,శ్రీనివాస్, వరంగల్ ధ్యానప్రచారకురాలు వరలక్ష్మి, మరియు విద్యా సంఘాల నాయకులు, సంఘసంస్కర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# బీజేపీ హుజూరాబాద్ సంస్థ గత ఎన్నికల వర్క్ షాప్

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 12)**

కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షులు గంగిశెట్టి రాజు, అధ్యక్షతలో హుజురాబాద్ పట్టణ సంస్థగత ఎన్నికల వర్క్ షాప్, పట్టణ కార్యవర్గ సమావేశం నిర్వహించారు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దండు కొమురయ్య,పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.. అధిష్టానం ఆదేశాల మేరకు బూత్ స్థాయి ఆ పై నాయకులు తమ రిఫరల్ కోడ్ పై 100 సభ్యత్వాలు తప్పకుండ నిర్థిష్ట సమయం లో పూర్తి చేయాలనీ కోరారు.బూత్ అధ్యక్షులు నియమించడానికి నాయకులు కార్యకర్తలు సంసిద్ధం కావాలని కోరారు.ప్రతి కార్యకర్త పార్టీ కోసం సంస్థగతంగ పని చేయాలని వివరించారు...ప్రజా ప్రతినిధులు బిజెపి జిల్లా పదాధికారులు పట్టణ నాయకులు శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..




# హుస్నాబాద్ ప్రజల సంక్షేమం కోసం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం పూజ

**భారీగా పాల్గొన్న హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలు**

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 12)**

హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు హుస్నాబాద్ ప్రజల సంక్షేమం కోసం శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు, కార్యకర్తలు ,ముఖ్య నేతలు పాల్గొన్నారు. శ్రీ రమా సత్యనారాయణ స్వామి వ్రతం అనంతరం కరీంనగర్ , సిద్దిపేట జిల్లా కలెక్టర్లు పమేలా సత్పతి, మిక్కిలినేని మను చౌదరి, అడిషనల్ కలెక్టర్లు హుస్నాబాద్ క్యాంప్ కార్యాలయంలో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ ,ఇతర ముఖ్య నేతలు వేలాది గా హుస్నాబాద్ ప్రజలు పాల్గొని బోజనాలు స్వీకరించారు..మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ఏకాదశి పర్వదినాన నియోజకవర్గ ప్రజలంతా సర్వేజనా సుఖినోభవంతు అందరూ బాగుండాలని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాన్ని హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించుకున్నమన్నారు.ప్రజలంతా వచ్చి సత్యనారాయణ స్వామి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు..వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.రాబోయే కాలంలో ఈ ప్రాంతమంతా సుభిక్షంగా పాడి పంటలతో మంచి వర్షాలతో ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ సత్యనారాయణ స్వామి వారిని వేడుకున్నారు.



# తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదు

**తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలుగు దేశం పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గ అడహక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ ఆధ్వర్యంలో ఈ రోజు ఖమ్మం పట్టణ రోటరీ నగర్ లో జరిగినది. ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తెలుగు దేశం పార్టీ మాత్రమే ప్రజలకు సేవ చేస్తుందని, చంద్రబాబు గారి సారథ్యం లో పని చేయడానికి సిద్ధమని వారంతా పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. రాష్ట్రం లో ప్రస్తుతం రాజకీయ శూన్యత ఉన్నందున, తెలుగు దేశం పార్టీ ఆ ఖాళీ భర్తీ చేయాలని వారు కోరారు. ఒకపక్క కాంగ్రెస్ %దీ=రా% పార్టీలు కుమ్మక్కై ప్రజా సమస్యలు పట్టించుకోకపోవడం వలన సామాన్యులు బతక లేకపోతున్నారు. మరొక పక్క అన్నదాతలు, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులలో తెలుగు దేశం పార్టీ మాత్రమే తెలంగాణ లో ప్రత్యామ్నాయం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, చావా నరేందర్, మల్లెంపాటి రాము, దొడ్డపునేని నరసింహారావు, సాయిలి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేడు స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్లు దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 తెలుగు వెలుగు :**

తెలంగాణాలో స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన రిజర్వేషన్లు దామాషాపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.వికారాబాద్ జిల్లాలోని బి.సి.కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, బి.సి.కుల సంఘాలు, ప్రజా ప్రతినిధులు, ఇతర కుల సంఘాలు, ప్రజా ప్రతినిధుల నుండి, పార్టీల నుండి ప్రజలనుండి సమర్పణలు, అభ్యర్ధనలు, సలహాలు ఆక్షేపనలను నవంబర్ 13న ఉదయం 10.30 గంటలకు రంగారెడ్డి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయము (కలెక్టరేట్)లో డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ భుసాని వెంకటేశ్వరరావు, బి.సైదులు ప్రజా అభిప్రాయసేకరణ జరపనున్నారని ఆయన తెలిపారు. ఆయా కులాల స్థితిగతుల పై డేడికేటేడ్ కమిషన్ కు వ్యక్తులు, నమోదిత నమోదుకాని అసోసియేషన్ల నుండి వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటిరియల్ సాక్షాలను వారి సంబదిత విషయాలను పేర్కొంటూ స్థానిక సంస్థల వారిగా కల్పించాల్సిన అవసరమైన రిజర్వేషన్ల దామాశాను పేర్కొనే విషయంలో సమర్పణలు, అబ్యర్థనలు,సలహాలు,అక్షేపనలను డేడికేటేడ్ కమిషన్ ముందు హాజరై తెలియజేయవచ్చని కలెక్టర్ తెలిపారు.



# ప్రద్యుమ్న చారి గారిని పరామర్శించిన మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు.

**హరినాథ్ బాబు మరియు పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ఏదులాపురం,వరంగల్ క్రాస్ రోడ్ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాగర్జునపు.ప్రద్యుమ్న చారి గారు ఇటీవల అనారోగ్యం తో హైదరాబాద్ లోని స్టార్ హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం హార్ట్ స్టంట్ చేయించుకొని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు తెలుసుకొని వారి కుటుంబానికి ధైర్యం చెప్పి వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని మనోధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చి వారికి ఆర్థిక సహాయం చేసిన మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు.హరినాథ్ బాబు మరియు పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా సురేష్ నాయక్.



# మహారాష్ట్ర ఎన్నికల సరళిని పరిశీలించిన బోయినపల్లి వినోద్ కుమార్ బృందం.

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబరు 12 )**

మహారాష్ట్ర శాసన సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ , ఎమ్మెల్సీ తక్కళ్ళపల్లి రవిందర్ రావు , తెలంగాణ పౌరసఫరాల శాఖ కార్పొరేషన్ మాజీ చైర్మన్ రవీందర్ సింగ్, రంగినేనీ పవన్ కుమార్(ఆదిలాబాద్) హైదరాబాద్ నుండి తన వెంట మరో ఇద్దరు సీనియర్ జర్నలిస్టులతో కలిసి రెండు రోజుల పాటు పర్యటించారు. గురుద్వారా ను దర్శించుకున్నారు. అనంతరం పూజారులు ఆశీర్వచనం అందించారు.మరట్వాడా, విదర్భ ప్రాంతాల్లోని పలు శాసనసభ నియోజకవర్గాల్లో ఉన్న గ్రామాలను సందర్శించి ఎన్నికల ప్రక్రియ గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నాందేడ్, కిన్వట్, బోఖార్, నాయిగొాన్, ముఖేడ్ ప్రాంతాల్లో (విద్యావేత్తలు, న్యాయవాదులు,ఇంజనీర్లు) రాజకీయ విశ్లేషకుల ను కలిసి మహారాష్ట్ర ఎన్నికల సరళి గురించి అభిప్రాయాలు తెలుసుకున్నారు.





# తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు సాయి భాషా ని ఘనంగా సన్మానించిన పట్టణ యువత.

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

ఈరోజు సంగారెడ్డి పట్టణం ఐబి లోని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన సాయి భాష ని సంగారెడ్డి పట్టణ మరియు పిఎంకె యువసేన నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సాయి భాషా మాట్లాడుతూ నా పైన నమ్మకంతో ఈ బాధ్యతను ఇచ్చిన ఆర్ కృష్ణయ్య గారికి మరియు రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ కి ధన్యవాదాలు తెలుపుకుంటూ విద్యార్థుల సమస్యలను అధికారులు మరియు నాయకుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరిస్తానని కానీ ఎడల పోరాటాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోని పిఎంకె యువసేన నాయకులు,జిల్లా విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్షను అభ్యర్థులు

# ప్రశాంతమైన వాతావరణంలో రాసేలా అన్ని ఏర్పాట్లు చెయ్యాలి

**అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు.**

**జిల్లా సిద్దిపేట్ తెలంగాణ**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

మంగళవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని సమావేశ మందిరంలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు సంభందించి చిప్ సూపరిండెంట్, డిపార్ట్మెంట్ ఆపిసర్, రూట్ ఆపిసర్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, పోలిస్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ముందుగా జిల్లా రిజినల్ కో ఆర్డినేటర్ విపి. రాజు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా టిజిపిఎస్ సి గ్రూప్-3 పరీక్ష నిర్వహణ గురించి క్లుప్తంగా వివరించారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో 37 సెంటర్లలో 13,408 మంది అభ్యర్థులు గ్రూప్ 3 పరీక్ష రాయనున్నారని, ఆయా సబ్జెక్ట్ ల వారీగా మూడు పేపర్లు నవంబర్ 17వ తేది ఉదయం 10 గంటల నుండి 12:30వరకు జనరల్ స్టడీస్%ఢ% జనరల్ అబిలిటి పేపర్-1, మద్యాహ్నం 3గంటల నుండి సాయంత్రం 5:30గంటల వరకు హిస్టరీ-పోలిటి-సోసైటి పెపర్-2, నవంబర్ 18వతేది ఉదయం 10గంటల నుండి 12:30 గంటల వరకు ఎకానమీ డెవలప్మెంట్ పేపర్-3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చెయ్యాలని అధికారులకు సూచించారు. జిల్లా



కేంద్రంలో 4 రూట్ లుగా విభజన చేశాక రూట్ అధికారులు మీకు కేటాయించిన పరీక్ష కేంద్రాలను ఒక రోజు ముందే చూసుకోని పరిక్ష రోజు స్ట్రాంగ్ రూం నుండి పరిక్ష పత్రాలను సెంటర్లకు చేర్చడం, తీసుకెళ్ళడం విత్ పోలిస్ ఎస్కార్ట్ సహయంతో పూర్తి బాధ్యత మీదే. పరిక్ష సమయానికి అరగంట ముందే గేటు ముసెస్తారు. బయోమెట్రిక్ ప్రాసెస్ పూర్తిగా ఆప్ లైన్ లొ చేయబడుతోంది. పరిక్ష కేంద్రాలలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు ఓన్లీ సాధారణ చేతి గడియారం మాత్రమే అనుమతి ఇవ్వబడుతుంది. పరిక్ష కేంద్రం వద్ధ రెండు ప్రదేశాల్లో చెక్ చెస్తారు. ఏ సెంటర్లో అయిన కొంత మంది అభ్యర్థులు పరీక్ష రాయకుండా ఏదైన సమస్య తలెత్తిన, మాల్ ప్రాక్టీస్ కి పాల్పడిన వెంటనే ఆయా ఫ్లైయింగ్ స్క్వాడ్ మిగితా వారికి పరీక్ష రాయడంలో ఇబ్బంది తలెత్తకుండా చూసుకోవాలి వినని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. కంటి చుపు లేని వారికి అవసరం అయిన వారికి టిజిపీఎస్సి మార్గదర్శకాలు ప్రకారం స్క్రైబ్ లను ఇవ్వడం జరుగుతుంది. నవంబర్ 16,17,18 ముదు రోజులు ఎలాంటి కరెంట్ కోతలు లేకుండా చూసుకోవాల విద్యుత్ శాఖ అధికారులకు, ప్రతి సెంటర్ వద్ద ఒక ఆశా ఎఎన్ఎం తో కూడి హెల్త్ సంబంధిత సేవలు అందించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, ఆర్టీసి అధికారులు స్పెషల్ బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. పోలిస్ అధికారులు పరిక్ష కేంద్రం చుట్టూ 144సెక్షన్ అమలు మరియు చుట్టు ప్రక్కన ఎలాంటి వాహనాలు పార్కింగ్ అలాగే పరిక్ష కేంద్రం చుట్టూ గట్టి బందోబస్తు, ప్రిస్కింగ్ ప్రక్రియ, పోలిస్ ఎస్కార్ట్ అందించాలని పోలిస్ నోధల్ ఆపిసర్ అడిషనల్ డీసీపీ(ఏఆర్) సుభాష్ చంద్రబోస్ కి తెలిపారు. అందరు అధికారులు సమన్వయంతో టిజిపిఎస్ సి గ్రూప్-3 పరీక్ష నిర్వహణను విజయవంతం చేసెలా పని చెయ్యాలని అధికారులను ఆదేశించారు.

# విద్యారంగంపై సర్కార్ చిన్న చూపు

**ఫీజు రియంబర్స్మెంట్ విడుదల పట్ల ప్రభుత్వం వివక్షతను విడనాడాలి**

**సీఎం వద్ద విద్యాశాఖ ఉన్న సమస్యల పరిష్కారం లేదా?**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్**

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 12 )**

విద్యార్థుల పట్ల వివక్షత చూపుతూ విద్యారంగ సమస్యలు పరిష్కరించకుండా, పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయకుండా విద్యారంగంపై రాష్ట్ర సర్కార్ చిన్న చూపు చూస్తుందని సిఎం వద్దే విద్యాశాఖ ఉన్న సమస్యల పరిష్కారం ఇంకెప్పుడు అని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ ప్రకటన లో అన్నారు..ఈ సందర్భంగా రామారపు వెంకటేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు రూ. 7650 వేల కోట్ల రూపాయలు విడుదల చేయకపోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు అనేక ఆర్థికపరమైన అవస్థలు ఎదుర్కొంటూ తీవ్ర మానసిక ఆవేదన చెందుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేస్తుందని ఎన్నికల ముందు పదే పదే మాట్లాడి కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలు మొత్తం ఒకే సారి విడుదల చేస్తామని చెప్పి నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్ షిప్స్ బకాయిల విడుదల చేయడంలో నిర్లక్ష్యం చేయడం సరికాదని, సర్కారు ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..అదేవిధంగా విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమను కనబరుస్తుందని, విద్యార్థుల పట్ల వివక్ష చూపిన ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలను మొత్తం విడుదల



చేయడంతో పాటు విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలని లేనియెడల ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దశల వారీగా ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

# పంట అవశేషాలుతగలబెట్టవద్దు

**రైతు సోదరులు పంట అవశేషాలు తగలబెట్టవద్దు :**

**తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 12**

మల్లాయిగూడెం గ్రామంలోని వరి పంట అవశేషాలను తగలబెట్టిన పంట క్షేత్రాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంట కోతలు పూర్తయిన తర్వాత మిగిలిన అవశేషాలను అక్కడక్కడ తగలబెట్టడం గమనించడం జరిగిందనీ, ఈ విధంగా చేయడం వలన భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోవడమే కాకుండా సేంద్రియ కర్బనం కూడా దెబ్బతింటుందని తెలియజేశారు.ఈ విధంగా తగలబెట్టడం ద్వారా వాతావరణ కాలుష్యం పెరగడంతోపాటు భూమి యొక్క భౌతిక స్థితి కూడా దెబ్బతింటుంది.కావున రైతు సోదరులు పంట అవశేషాలు తగలబెట్టకుండ భూమిలో కలియదున్నాలి. ఇలా చేయటం వలన భూమిలొ సేంద్రియ పదార్థం పెరిగి నేల గుళ్ళబారుతుంది. వరి పంటలో ఒక ఎకరంలోని పంట అవశేషాలను నేలలో కలియదున్నడం ద్వారా 36.8% కార్బన్,నత్రజని 1% ,భాస్వరం 0.06% భూమిలో కలుస్తుంది. అదే విధంగా ఒక ఎకరంలోని వరి పంట అవశేషాలను కాల్చడం ద్వారా 920-1380 కేజీల సేంద్రియ కర్బనం,25-3 7.5 కేజీల నత్రజని,1.5 -2.25 కేజీల భాస్వరం ,62.5-93.75 కేజీల పొటాష్ గాలిలో కలిసిపోతుందని తెలియజేశారు.కావున రైతులు పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి రామడుగు వాణి, రైతులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య కార్మికుడి లంబాడీ నరసింహ డ్రైనేజీ లో మృతి

**మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలి**

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పారిశుద్ధ్య కార్మికుడి లంబాడీ నరసింహ పారిశుద్ధ్య విధుల్లో భాగంగా సోమవారం ప్రమాదవశాత్తు మృతి చెందారు.మృతి చెందిన నరసింహ కుటుంబానికి న్యాయం చేయాలని బొల్లారం బీజేపీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు.ఘటనా స్థలానికి చేరుకుని దగ్గర ఉండి మృతదేహాన్ని బయటికి తీయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు ఎంతో కష్టపడి మురికి లో సైతం పని చేస్తున్నారని అలాంటి వారి పట్ల సేఫ్టీ పద్ధతులు పాటించి ఉంటే ఇలా జరిగి ఉండేది కాదని ఆయన అన్నారు.మృతి చెందిన నరసింహ కుటుంబానికి న్యాయం చేయాలని లేనిపక్షంలో మున్సిపల్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





# కుల గణనపై కువిమర్శలు మానాలి

## ప్రతిపక్షాలకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హితవు..

**(తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 12)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణనపై ప్రతిపక్షాలు కువిమర్శలతో రాద్ధాంతం చేస్తున్నాయని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. కుల గణనకు ఎవరూ సాహసించని తరుణంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టాలని చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడమే కాకుండా ఈ నెల 6వ తేదీ నుంచి రాష్టంలో కుల గణన చేపట్టిందని వివరించారు. కుల గణన చేపట్టడాన్ని స్వాగతించకుండా ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు హేతుబద్ధతలేదని ఆయన స్పష్టం చేశారు. మహారాష్ట్ర ఎన్నికల్లో గెలవడం కోసమేనని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించడాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి తప్పుబట్టారు. మహారాష్ట్ర ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే ఆగమేఘాలపైన కుల గణన చేయిస్తున్నామనడంతో కేటీఆర్ కు రాజకీయ పరిపక్వత లేదని తేలిపోయిందని ఆయన ఎద్దేవా చేశారు. యాస, ప్రాసలతో నోటికేది వస్తే అది మాట్లాడితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని, ఆ నమ్మకం లేకనే ప్రజలు తిరస్కరించారనే విషయాన్ని కేటీఆర్ గుర్తించు కోవాలన్నారు. కుల గణన సర్వేపై బీజేపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. ఆ పార్టీ నాయకుల మాటల్లోనూ వైరుధ్యాలున్నాయని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన సర్వేను మహారాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడు ధర్మపాల్ మేశ్రామ్ ఆ పార్టీ నాగ్ పూర్ సభలో స్వాగతిస్తున్నట్టు ప్రకటించగా, తెలంగాణ కమలనాథులు మాత్రం కుల గణనపై కువిమర్శలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కుల వివక్ష, కుల వ్యవస్థ ఉన్నప్పుడు అసమానతలు కూడా ఎక్కువగా ఉంటాయనే సోయి ప్రతిపక్షాలకు లేకపోవడం విచారకమని ఆయన పేర్కొన్నారు.ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా విమర్శలు చేయడం ప్రతిపక్షాలకు పనిగా మారిందని ఆయన ఎద్దేవా



చేశారు.కులాల గణన చేపట్టాలనే డిమాండ్ ముమ్మాటికీ న్యాయమైనదేనని, ఎప్పటికైనా దీన్ని చేపట్టాల్సిందేనని డాక్టర్ కవ్వంపల్లి స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు కుల గణనకు ఎదురవుతున్నట్లుగా చెబుతున్న సవాళ్లన్నీ ఊహాగానాలేనని ఆయన కొట్టి పారేశారు. అయితే, కుల గణనను చేపట్టడం ద్వారా ప్రభుత్వ పథకాలను అవసరమైన వర్గాలకు మెరుగ్గా చేరవేయడం సాధ్యమవుతుందన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి కుల గణనను సహకరించాలని ఆయన ప్రతిపక్షాలను కోరారు.

# చదివే సమాజాన్ని మార్చే ఆయుధం

## సెయింట్ జూడ్స్ ప్రైమరీ ప్రిన్సిపల్ ఉషారాణి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 తెలుగు వెలుగు:**

సమాజంలో చదువు ఆయుధం లాంటిదని సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఉషారాణి అన్నారు.జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ఆమె కొన్ని విషయాలు మాట్లాడారు. ప్రతి ఏటా నవంబర్ 11న మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవం జరుపుకోవడానికి ఒక ప్రత్యేకతుందన్నారు. భారతదేశానికి మొట్టమొదటి విద్యా మంత్రిగా పనిచేసిన మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ గౌరవార్థంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. భారతదేశంలో ఉన్నత విద్యకు బీజం పోసిన మహా వ్యక్తి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అన్నారు. దేశంలో ఉన్నత విద్యకు ఊపిరి పోసిన మహనీయునిగా ఆజాద్ ను అభిమానిస్తుంటారు అన్నారు.చదువు ఆయుధం లాంటిది చదువు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోవాలని ఉషారాణి విద్యార్థులకు సూచించారు. పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థుల్లో భయం ఉత్సాహం ఉంటుందని తమ లక్ష్యాన్ని సాధించే దిశగా దృష్టి సారించాలన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యం గొప్పగా ఉండాలని ఆమె సూచించారు. చదువులో డిగ్రీలు ముఖ్యం కాదని నైపుణ్యంతో కూడిన విద్య ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు. విద్యతోనే భవిష్యత్తును మార్చుకోవాలని ఉషారాణి అన్నారు. విద్యతో భవిష్యత్తును మార్చుకోవచ్చని విద్యా ప్రతి ఒక్కరికి ఆయుధం లాంటిదని ఆమె వివరించారు. పాఠ్యాంశాలపై తర్ఫీదు, మనోధైర్యాన్ని, వ్యక్తిగత నైపుణ్యానికి పెంపొందించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు సమాజంలో ఎందరో ఉన్నారని విద్యార్థులు వారి సేవలను వినియోగించుకోవాలని ఉషారాణి సూచించారు. చదువు ఒక్కటే సమాజాన్ని మార్చగలదని ఆ చదువును ప్రతి విద్యార్థి ప్రేమించి ఆస్వాదించాలని ఉషారాణి అన్నారు. ప్రపంచీకరణ విధానాలకు లోబడకుండా భవిష్యత్తు లక్ష్యసాధనకై కృషి చేయాలని విద్యకు దూరంగా ఉన్న విద్యార్థులకు విద్యను అందించేలా తోటి విద్యార్థుల ఆలోచన మెరుగుపడాలని కోరారు. ఉన్నత స్థాయికి ఎదగాలని నేటి సమాజంలో మారుతున్న విద్యారంగంతో విద్యార్థుల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు ప్రభుత్వాలు చేపడుతున్నాయని అన్నారు. ఎటువంటి భ్రమలకు లోబడకుండా శాస్త్రీయ విద్యతో మెలగాలని ఆమె అన్నారు. విద్యార్థులు అంకిత భావంతో చదివితే అనుకున్న లక్ష్యాన్ని సులువుగా చేరుకోవచ్చని ఆమె అన్నారు. సమాజంలో ఉన్నతంగా జీవించాలన్న



గౌరవంగా ఉండాలన్న ఉన్నత పదవులు చేపట్టాలన్న చదువు ఒక్కటే ఆయుధమని ఆమె విద్యార్థులకు సమాజానికి సూచించారు.

# మహబూబ్ నగర్ జిల్లా పరిధిలో మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో

## భరోసా మరియు షీ టీం కేంద్రాల నూతన భవన ప్రారంభోత్సవం

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయ అనుసారం తెలంగాణ పోలీస్ మహిళా విభాగం నేతృత్వంలో అన్ని జిల్లా కేంద్రాలలో భరోసా కేంద్రాలను విస్తరించాలనే నిబద్ధతతో ముందుకు సాగుతూ, తెలంగాణ రాష్ట్ర పోలీసు మహిళా భద్రతా విభాగం మంగళవారం (12 నవంబర్ 2024) 02 కొత్త భరోసా కేంద్రాలను ప్రారంభించారు శిఖా గోయల్, డిజిపి మహిళా బద్రత విభాగం, రేమా రాజేశ్వరి,డి.ఐ.జి మహిళా బద్రత విభాగం మరియు అశోక్ కుమార్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, మహిళా బద్రత విభాగం వారి ఆధ్వర్యంలో ఇట్టి భరోసా మరియు షీ టీం కేంద్రాలను నిరంతర పర్యవేక్షణలో నిర్వహిస్తారు.మహబూబ్ నగర్ పట్టణంలో మోనప్ప గుట్ట లో నూతనంగా నిర్మించిన భరోసా సెంటర్ భవనానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ జి.చిన్నా రెడ్డి స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి, స్థానిక పార్లమెంటు సభ్యులు డి కె అరుణ, జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, జిల్లా ఎస్పీ డి.జానకి లతో కలిసి ప్రారంభోత్సవం చేశారు.తెలంగాణ పోలీసు మహిళా భద్రతా విభాగం నేతృత్వంలోని భరోసా కేంద్రాలు, మహిళలు మరియు పిల్లలపై నేరాల బాధితులకు అంకితమైన సింగిల్ విండో సపోర్ట్ సెంటర్ల ద్వారా సహాయం అందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వినూత్న వ్యూహాన్ని ప్రతిబింబిస్తాయి. ప్రాణాలతో బయటపడిన వారికి అందించే సేవలలో కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సహాయం, పునరావాసం మరియు ఇతర అవసరమైన సేవలు అందుబాటులో ఉన్నాయి. భరోసా కేంద్రాల విస్తరణ బాధితుల కేంద్రీకృత సేవలను మెరుగుపరచడం మరియు మహిళలు మరియు పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని పెంపొందించడం పట్ల తెలంగాణ రాష్ట్ర పోలీసుల యొక్క దృఢమైన అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. ప్రతి కేంద్రంలో సమగ్ర సహాయం కోసం ఒక మహిళా పోలీసు అధికారి మరియు వైద్య అధికారి ఉంటారు.రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులుజి.చిన్నా రెడ్డి మాట్లాడుతూ ఇట్టి భరోసా కేంద్రాల ద్వారా బాధిత మహిళలకు రక్షణ కల్పించడంతో పాటు వారికి అవసరమైన సత్వర న్యాయం సహాయం అందించడం జరుగుతుందని, తెలంగాణ పోలీసులు భరోసా కేంద్రాల పరిధిని విస్తరింపజేస్తున్నందున, చురుకైన చర్యల ద్వారా రాష్ట్రంలో మహిళలు మరియు పిల్లల భద్రతను పెంపొందించడానికి మహిళా భద్రతా విభాగం యొక్క అంకితభావాన్ని కొనియాడారు.మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ బాలల మరియు మహిళల భద్రతకు ఈ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని, భరోసా కేంద్రాల ద్వారా మహిళలకు పూర్తి సంరక్షణ కల్పించే విధంగా సేవలు అందించడం జరుగుతుందన్నారు. మహిళలు, బాలికలపై జరిగే అత్యాచారాలు, అఘాయిత్యాలు, ఫొక్సో కేసులను ఈ కేంద్రం ద్వారా బాధితులకు న్యాయ, సహకారం అందించి వారికి భరోసా కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలు ప్రతి ఒక్కరు భరోసా కేంద్రం ద్వారా లభించే సేవలు సదుపాయాలపై అవగాహన పెంపొందించుకోని బాధిత మహిళలు ధైర్యంగా పోలీస్ స్టేషన్ లేదా భరోసా సెంటర్ కు ఫిర్యాదు చేస్తే రక్షణ తో పాటు న్యాయం కలుగ చేస్తుందని అన్నారు. అదేవిధంగా మెగా ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు సహకారంతో రూ.2.10 కోట్లతో ఈ భరోసా కేంద్రాన్ని నిర్మించడం గొప్ప విషయమని వారి యొక్క సహకారాన్ని కొనియాడారు.అనతరం జిల్లా ఎస్పీ డి.జానకి, మాట్లాడుతూ భరోసా కేంద్రం అనేది ముఖ్యంగా మహిళలు, పిల్లలు వివిధ రకాల దాడులలో బాధితులైన వారికి న్యాయపరంగా మానసిక సహాయాన్ని అందించడానికి చేసిన ప్రత్యేక సేవా కేంద్రం. ఇది బాధితులు ఎదుర్కొంటున్న శారీరక, మానసిక, సామాజిక, మరియు చట్టపరమైన సమస్యలను పరిష్కరించడంలో సహాయపడుతుంది.





భరోసా కేంద్రం ద్వారా బాధితులు ఒకే చోట అనేక రకాల సేవలను పొందవచ్చు, తద్వారా వారికి సత్వర న్యాయం మరియు మద్దతు అందేలా చేస్తుంది. ఇందులో కౌన్సెలర్లు, సైకాలజిస్టులు, న్యాయ సలహాదారులు, వైద్య అధికారులు, సహాయ నిపుణులు మరియు అంకితమైన పోలీసుల బృందం కలిగిన సమగ్రమైన సభ్యులతో పనిచేస్తుందన్నారు.పోలీసింగ్ మరియు లీగల్ ఎకో సిస్టమ్‌లో పూర్తిగా బాధితుల-కేంద్రీకృత విధానం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, ఇప్పటి వరకు ఈ కేంద్రాల ద్వారా రాష్ట్రంలో 5852 లైంగిక నేరాల నుండి పిల్లలను రక్షించడానికి (%ూజూా%) మరియు 1447 రేప్ కేసులలో న్యాయ మరియు పునరావాసం కల్పించడంలో కీలక పాత్ర పోషించాయి.

ఈ కార్యక్రమంలో శ్రీమతి %ణఖ% అరుణ, %వీూ%, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, %ూూా%, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు ఎస్.పి.రాములు, ఏ ఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, %ణజ=దీ ఞ్రా% రమణా రెడ్డి, వర్టికల్ %ఞ్రా% సుదర్శన్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులైన ప్రతి విద్యార్థి పేరుని భవిత సెంటర్ లో నమోదు చేసుకోవాలి

**-ఎన్.శంకర్,మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.**

**(సంగారెడ్డి జిల్లా తెలుగు వెలుగు ప్రతినిధి- సదాశివపేట)**

సదాశివపేట పట్టణంలో గల భవితా సెంటర్ ను సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు. భవితా సెంటర్ లో నిర్వహించిన ఫిజియోథెరపీ కార్యక్రమంలో సి.ఎం.ఓ వెంకటేశం పాల్గొని మండలంలోని ప్రతి గ్రామంలో గల దివ్యాంగులైన విద్యార్థుల వివరాలను భవిత సెంటర్లో నమోదు చేసుకుని,దివ్యాంగులైన విద్యార్థులకు వచ్చే ప్రతి ఒక్క సదుపాయాలను ఉపయోగించుకోవాలని తెలిపారు.మండల విద్యాధికారి ఎన్.శంకర్ మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో ఏదైనా గ్రామంలో దివ్యాంగులైన విద్యార్థుల వివరాలను నమోదు చేయించనట్లయితే భవిత సెంటర్ ఇంచార్జీ ఉపాధ్యాయుడు లాయిక్ 9395367205 ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ విద్యాసాగర్ మరియు సిఆర్పి రాజేశ్వరి పాల్గొన్నారు.



# జిన్నారం మండల కేంద్రంలోని భాజపా కార్యాలయంలో జిన్నారం మండల శక్తి కేంద్ర ఇన్చార్జులు ఆపై స్థాయి నాయకుల సమావేశం

**తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోని భాజపా కార్యాలయంలో జిన్నారం మండల శక్తి కేంద్ర ఇన్చార్యులు ఆపై స్థాయి నాయకుల సమావేశం మండల అధ్యక్షులు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఇట్టి కార్యక్రమాని లో ముఖ్యఅతిథిగా జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లంరాజు రెడ్డి గారు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నీ పోలింగ్ బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని ప్రతి బూతులో 200 సభ్యత్వం పూర్తి చేసే ఇద్దరూ క్రియాశీల సభ్యులను చేర్చాలని తర్వాత బూత్ కమిటీలు వేసి మండల అధ్యక్షులు ఎన్నిక వరకు కూడా నిర్విరామంగా కృషి చేయాలి భారతీయ జనతా పార్టీ అంటేనే కార్యకర్తల పార్టీ కనుక మనం అన్ని కమిటీలు పూర్తి చేసుకోవాలని జిన్నారం మండల కమిటీకి సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాపరెడ్డి సీనియర్ నాయకులు కురుపల్లి నర్సింగరావు, దోమడుగు రమేష్, వంగేటీ రాజిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శులు మద్దూరి రాజు, వెంకటేష్ ముదిరాజ్ ఉపాధ్యక్షులు పూడూరు సుధాకర్, కోశాధికారి వెంకటేష్ శ్రీనివాస్ కార్యకర్తలు పాల్గొన్నారు



# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**తెలుగు వెలుగు కూసుమంచి**

పిండిప్రోలు గ్రామ శివారులో పప్పులు ఉపేందర్ నర్సరీ పక్కన పేకాట స్థావరాలపై పోలీస్ దాడులు. పిండిప్రోలు గ్రామానికి చెందిన ఆరుగురు వ్యక్తుల మీద కేసు నమోదు, మూడు సెల్ ఫోన్లు, మూడు బైకులు , 2350 రూపాయలు మరియు పేక ముక్కలు స్వాధీనం చేసుకున్న పోలీసులు



# ప్రతీ ఇంటిని సందర్శిస్తూ పక్కాగా సమగ్ర సర్వే

**(మెదక్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి )**

రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవిమెదక్ పట్టణంలో ప్రతి నివాస ప్రాంతంలోని ప్రతి ఇంటిలో సమగ్ర సర్వేను పక్కాగా నిర్వహించాలని మెదక్ రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి అధికారులనుఆదేశించారు.మంగళవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో ఆర్టీసీ కాలనీ వార్డ్ నెంబర్ 18లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణ కోసం నిర్వహిస్తున్న సమగ్ర సర్వే తీరును సంబంధిత తాసిల్దార్ లక్ష్మణ్ బాబుతో కలిసి ఆర్డీవో పరిశీలించారుఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే ఫారంలోని ప్రశ్నావళి ప్రకారం నిర్ణీత నమూనాలో సమాచారాన్ని సేకరిస్తున్నారా లేదా అన్నది తనిఖీ చేశారు. ప్రతి కుటుంబంలోని ఒక్కో వ్యక్తి వారీగా పూర్తి సమాచారాన్ని సేకరించాలని ఎన్యూమరేటర్ కు సూచించారు. ఇప్పటివరకు ఎన్ని ఇళ్లలో సర్వే పూర్తయ్యింది, కుటుంబ వివరాల సేకరణ సందర్భంగా ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా? కొత్తగా గమనించిన అంశాలు ఏమైనా ఉన్నాయా? అని ఆరా తీశారు. , ఏ చిన్న తప్పిదానికి సైతం తావు లేకుండా నిర్ణీత కోడ్ లను పొందుపరుస్తూ స్పష్టమైన సమాచారంతో దరఖాస్తు ఫారాలను పూరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు



# కుల గణన పై మోడీ వాక్యాలు ఉపసంహరించుకోవాలి:

## బీసీ హక్కుల సాధన సమితి నాయకులు..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుల గణన చేస్తే అనైక్యత వస్తుందని రాంచి ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీకి మరోసారి బీసీ లపై ఉన్న విద్వేషం కనిపిస్తోందని అలాంటి వాక్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి నాయకులు షాపూర్ నగర్ కార్యాలయంలో పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మోడీ వచ్చాక దేశ జనాభాలో 8 శాతం లేని అగ్రవర్ణాలకు పేదలు అనే పేరుతో 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన మోడీ నేడు కులగనన జరిగితే 80 శాతంగా ఉన్న బిసిలు "తమ జనాభా ఎంతో ప్రభుత్వంలో అంత వాటా" అడిగితే అగ్రవర్ణాల వారి రాజకీయ,ఆర్థిక,సమాజిక స్థితిగతులు మారి బీసీలు ఎదుగుతారనే భయంతో ఒక కుట్రను మరోసారి ప్రజల మధ్య తీసుకొచ్చారని కావున బీసీలు వారి అసలు స్వరూపాన్ని గుర్తించి "మనమేంత మన వాటా అంత" అనే విదంగా పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు.కుల గణన జరిగితే బీసీలు రాజకీయ వాటా అడుగుతారని,ఉద్యోగాలలో వాటా అడుగుతారని,ప్రమోషన్ లో వాటా అడుగుతారని చివరగా రాజ్యాధికారమే చెప్పట్టే అవకాశం ఉందని అందుకే బీసీలు ఎదగకుండా అగ్రవర్ణాలే ఎదిగే విధంగా చూస్తూ బీసీలను వారి జనాభా ఎంతో కూడా తెలియకుండా చేసేందుకే కుల గణనను వ్యతిరేకిస్తున్నారని రానున్న రోజుల్లో బీసీలు కూడా వారి వాటా కోసం సాధించడానికి రాజకీయాలకు అతీతంగా ఉద్యమించాలని అన్నారు.ఈ సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు స్వామి,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,బీసీ నాయకులు మల్లేష్,శ్రీనివాస్, నర్సింహ,అశోక్,ప్రసాద్ లు పాల్గొన్నారు..




# అక్రమ నిర్మానాలను ఆపండి:

## సి పి ఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

బాచుపల్లి మండల పరిధిలోని నిజాంపేట్ సర్వే నెంబర్ 109 లో ప్రభుత్వ భూమిని 7 ఎకరాల 36 గుంటలు స్థలం కబ్జా చేసి జరుపుతున్న అక్రమ నిర్మాణాల పై బాచుపల్లి మండలం డిప్యూటీ తహసీల్దార్ ప్రభుదాస్ కి సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేసారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ హాజరైనారు.అనంతరం వారు మాట్లాడుతూ బాచుపల్లి మండల పరిధిలో అనేక చోట్ల ప్రభుత్వ భూమి ప్రవేట్ పత్రాలతో కబ్జా చేయడం అలవాటుగా మారింది.అలాగే నిజాంపేట్ సర్వే నెంబర్ 109లో చాలా వరకు కబ్జాలు జరిగినవవి అన్నారు.దీనిపై అనేక సార్లు కలెక్టర్ కి,మండల తహసీల్దార్ కి,కమిషనర్ కి పిర్యాదు చేయడం జరిగినదని అన్నారు.కానీ తూతుమంత్రంగా కులాగోట్టడం జరిగిందని గుర్తుచేశారు.కనుక వెంటనే అట్టి ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రభుత్వ అధీనంలోకి తీసుకోవాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తామని హేచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆశీ,యాదయ్య,వాసు, ఢిల్లేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు..



# ట్రిపుల్ ఐటీలో విద్యార్థి ఆత్మహత్య

## కారకులను శిక్షించాలని బిఆర్ఎస్వి ధర్నా

**నిర్మల్,నవంబర్12తెలుగు వెలుగు:**



ట్రిపుల్ ఐటీలో విద్యార్థి ఆత్మహత్యపై కారకులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ బాసర ట్రిపుల్ ఐటీ మెయిన్ గేట్ వద్ద బీఆర్ఎస్వీ నాయకులు నిరసన చేపట్టారు. విద్యార్థుల సమస్యలను వెంటనే తీర్చాలని, వీటిపై అధికారులతో మాట్లాడాలని, లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేశారు. కాగా, నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో సోమవారం పీయూసీ రెండో సంవత్సరం చదువుతున్న స్వాతిప్రియ(18) హాస్టల్ గదిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నది.నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌కు చెందిన రవీందర్-ఉజ్వల దంపతుల కూతురు స్వాతిప్రియ ట్రిపుల్ ఐటీలో పీయూసీ రెండో సంవత్సరం చదువుతుంది. హాస్టల్ గదిలో తోటి విద్యార్థులు టిఫిన్ చేయడానికి మెస్‌కు వెళ్లగా ఎవరు లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. తోటి విద్యార్థులు టిఫిన్ చేసి రూంకు వచ్చాక స్వాతి ప్రియ ఉరి వేసుకుని ఉండడంతో విషయాన్ని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు. అధికారులు సీఐ రాకేశ్, బాసర ఎస్సై గణేశ్‌లకు సమాచారం ఇవ్వడంతో ఘటన స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని కిందకి దించి అంబులెన్సులో భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు.స్వాతిప్రియ ఫోన్, అక్కడ లభ్యమైన సూసైడ్ లెటర్‌ను స్వాధీనం చేసుకుని స్వాతిప్రియ తల్లిదండ్రులకు సమాచారం అందించారు. కాగా.. యూనివర్సిటీకి చేరుకోక ముందే మృతదేహాన్ని తరలించడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు నా బిడ్డను ట్రిపుల్ఐటీ యాజమాన్యమే చంపేసిందని ఆవేదనను వ్యక్తం చేశారు. సీనియర్ విద్యార్థితోపాటు మరో తోటి విద్యార్థిని కూడా తనను వేధిస్తున్నారని నా కూతురు చెప్పిందని ఆఫీసులో ఫిర్యాదు చేయమన్నామని, ఫిర్యాదు చేసిన ట్రిపుల్ ఐటీ యాజమాన్యం పట్టించుకోక పోయి నా బిడ్డ చావుకు కారణమయ్యారని వాపోయారు.

# క్రీడా రంగానికి కేరాఫ్ గా కుత్బుల్లాపూర్ ను అభివృద్ధి చేయాలి :

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

గాజుల రామారం డివిజన్ గాజులరామారం స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరుగుతున్న క్రీడా మైదాన అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ క్రీడాకారులకు అన్ని మౌలిక వసతులు కల్పించి క్రీడలు అంటే కుత్బుల్లాపూర్,కుత్బుల్లాపూర్ అంటే క్రీడలు అనే విధంగా కుత్బుల్లాపూర్ ను అభివృద్ధి పరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ క్రిష్టప్ప,డిఈ రూపాదేవి,ఏఈ కళ్యాణ్,కార్పొరేటర్ రావుల శేషగిరి,పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి,సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్,డివిజన్ ఉపాధ్యక్షులు ఇబ్రహీం ఖాన్,మూసా ఖాన్,బోయినీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

హెచ్ఎంటి విద్యుత్ సబ్ స్టేషన్11/33 కెవి.(ఏవోఎల్)లో ఫీడర్ల మరమ్మతుల కారణంగా బుధవారం తెలంగాణ స్పిన్నింగ్ మిల్ కాలనీ(పట్వారి ఎన్క్లేవ్) సమీపంలోని పల్స్ హాస్పిటల్ వీధి,ఎస్బిఐ బ్యాంక్ వీధి,హెచ్.పి గ్యాస్ వీధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని దీంతోపాటు,చింతల్ శ్రీ సాయి కాలనీలోని 11/33 కెవి.ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా శ్రీ సాయికాలనీ,స్టార్ హెూమ్స్,నందానగర్, మారుతినగర్,గాంధీనగర్,సిలార్ గూడెం,వెంకటరామిరెడ్డి నగర్ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సిహెచ్.రాములు మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని కోరారు..

# రాజధాని రెసిడెన్షియల్ స్కూల్ ఆధ్వర్యంలో వాలీబాల్ త్రో బాల్ టోర్నమెంట్...

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ లో గల రాజధాని రెసిడెన్షియల్ స్కూల్ ఆధ్వర్యంలో ఈనెల 13 14 తేదీలలో వాలీబాల్ త్రో బాల్ టోర్నమెంట్ జరగనున్నట్లు స్కూలు నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలియజేశారు. బౌరంపేట లోని రాజధాని రెసిడెన్షియల్ స్కూలుకు సంబంధించిన ఓపెన్ ల్యాండ్ లో పోటీలు జరుగుతాయని ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులు ఈ పోటీలో పాల్గొనవచ్చని వారు తెలియజేశారు.

# పుట్టినరోజు సందర్బంగా కోలన్ హన్మంత్ రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ నాయకురాలు కౌసల్య..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు జె.కౌసల్య పుట్టినరోజు సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం హన్మంత్ రెడ్డి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకురాళ్లు పాల్గొన్నారు..



# సీఎం సహాయనిధి.. పేదల ఆరోగ్య పెన్నిధి:

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని ఆశ్రయించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి 4.50 లక్షల రూపాయల విలువ గల మూడు ఎల్ఓసి చెక్కులను పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదరికంతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఆరోగ్య భద్రత,భరోసానిస్తుందన్నారు.

**ఎల్ఓసి చెక్కులు మంజూరైన లబ్ధిదారుల వివరాలు : -**

(1) 131 - కుత్బుల్లాపూర్ డివిజన్ పద్మా నగర్ ఫేజ్ -2 కి చెందిన శ్యామల భర్త నర్సింగ్ రావు - 1.00 లక్ష రూపాయలు..

(2) 128 - చింతల్ డివిజన్ చంద్ర నగర్ కు చెందిన సిహెచ్. చంద్రిక తల్లి సిహెచ్.లక్ష్మి - 1.50 లక్షలు..

(3) సూరారం కి చెందిన డి.తేజస్విని తండ్రి డి.పెంటయ్య - 2.00 లక్షలు..



# జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి గారిని కలిసిన పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్.....

**సంగారెడ్డి జిల్లా తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి**

డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నూతన సిసి రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూరు కోరిన కార్పొరేటర్.పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతి నగర్, బండ్లగూడ, బాలాజీ నగర్, ఆల్విన్ కాలనీలలో రోడ్లు వర్షానికి దెబ్బతిని పూర్తిగా పాడయ్యాయని దీనివల్ల స్థానిక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆ కాలనీలలో నూతన సీసీ రోడ్ల నిర్మాణం అత్యంత అవసరం ఉందని, అందుకొరకు 1కోటి 20లక్షల రూపాయల నిధులు మంజూరు చేయాలని కోరుతూ పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఈ రోజు జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా వారి కార్యాలయంలో కలిసి, నిధుల మంజూరు కోరుతూ వినతి పత్రం సమర్పించడం జరిగింది.



# ఎడ్ల పందాలు ప్రారంభించిన తుంబూరు దయాకర్ రెడ్డి

**తెలుగు వెలుగు కూసుమంచి నవంబర్ 12**

నేలకొండపల్లి మండలం " రాజేశ్వరపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న ఎడ్ల పందాల పోటీలను ప్రారంభించిన "తెలంగాణా రాష్ట్ర రెవిన్యూ శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి గారు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు గారు మరియు మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్,కొడాలి గోవిందా రావు,కోర్లకుంటా నాగేశ్వరరావు,కుక్కల హన్మంతరావు,బచ్చలకూర నాగరాజు,మరియు రాజేశ్వరపురం గ్రామం ప్రజలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు..



# గ్యార్మి ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

**తెలుగు వెలుగు ప్రతినిధి**

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో హెచ్ఎంటి దర్గా నందు ఈనెల 20,21వ తేదీలలో నిర్వహించనున్న గార్మి ఉత్సవాల వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎంటి దర్గా కమిటీ ప్రెసిడెంట్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్,వైస్ ప్రెసిడెంట్ బాబు మియా,గౌస్ బాయ్,అన్సర్,వాజిత్,జావీద్,సమీర్ తదితరులు పాల్గొన్నారు..



# శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న హరీశ్‌రావు

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మంగళవారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ అర్చకులు హరీశ్ రావుకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా, మంగళవారం కోరుటల్లో ఉదయం 8 గంటలకు కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే రైతు పాదయాత్ర వెంకటాపూర్, మేడిపల్లి, తాటిపెల్లి, చల్‌గల్ మీదుగా జగిత్యాలకు చేరుకోనున్నది. చల్‌గల్ సమీపంలో హరీశ్ రావు పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి, అక్కడి నుంచి జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చి సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం కలెక్టరేట్‌కు వెళ్లి వినతిపత్రం సమర్పించనున్నారు.



## వనభోజనాలు మనలో సామాజిక స్పృహ,ఐక్యతను పెంపొందిస్తాయి :

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

తెలుగు వెలుగు ప్రతినిధి


గాజుల రామారం డివిజన్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంయుక్త ప్రథమ ఆర్యవైశ్య కార్తీకమాస సమారాధన మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ వనభోజనాలు మనలో సామాజిక స్పృహ,ఐక్యతను పెంపొందిస్తాయన్నారు.ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని ఆర్యవైశ్య సంఘం సభ్యులు,కార్యక్రమ నిర్వాహకులు పగిడి,శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ రేగూరి ప్రవీణ్ కుమార్,ప్రెసిడెంట్ ఉప్పల్ రమేష్,ఇంద్రసేనా గుప్తలు,ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు వాస శ్రీనివాస్,సోమిశెట్టి ప్రవీణ్ కుమార్,ఆకుల ప్రసాద్,ఆకుల ప్రభాకర్,మదిరాల శేఖర్,దేవరశెట్టి జగదీష్,బీరెల్లి వేణుగోపాల్,బివిఎస్ఎన్ మూర్తి,బచ్చు వంశి,చేవూరి సంతోష్,విజయ్ భాస్కర్,బీరెల్లి చంద్రశేఖర్,గట్టు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు..



## కూకట్పల్లిలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం...

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి నియోజక వర్గం లోని, వివిధ డివిజన్ చెందిన కుటుంబాల లబ్ధిదారులకు నాలుగు లక్షల 32 వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ బాలనగర్ కార్యాలయం లో మంగళవారం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా జ్యోతిలా ఉపయోగపడుతుందని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. ప్రజలు వీటిని సద్వినియోగపరచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, తూము మనోజ్, నరసింహ యాదవ్ ,విశాల్ సుదం, అరుణ్, బాలరాజు ,అస్లాం, తదితరులు పాల్గొన్నారు.



## మత్స్యకారుల అభివృద్ధిపై ప్రభుత్వం శ్రద్ధవహించాలి:

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

తెలుగు వెలుగు ప్రతినిధి

రాష్ట్రంలోని మత్స్యకారుల అభివృద్ధి పై ప్రభుత్వం శ్రద్ధ వహించాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు.మంగళవారం గాజులరామారం డివిజన్ చింతల చెరువు వద్ద నిర్వహించిన చేప పిల్లల విడుదల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధి కోసం గత బి.అర్. ఎస్.ప్రభుత్వ హయాంలో చెరువులలో మురుగునీరు కలవకుండా ఎస్టిపిలను నిర్మించడం జరిగిందని,తద్వారా మంచి చేపలు చెరువులలో లభ్యమవ్వడంతో పాటు పరిసరాలు మురుగుమయం కాకుండా ఆహ్లాదభరిత వాతావరణం ఏర్పడే విధంగా చేసామన్నారు.అదేవిధంగా ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ- ఏ లోకి మార్చాలనే డిమాండ్ ను ఇప్పటికే అసెంబ్లీలో చర్చించడం జరిగిందన్నారు.ఈ నియోజకవర్గ మత్స్యకారుల జీవన ప్రమాణాల పెంపు,అభివృద్ధిలో నా తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందన్నారు.అనంతరం చెరువు వద్ద గల కోటగుట్ట పెద్దమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో -ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డైరెక్టర్లు కె.రాము,సత్యవతి, లక్ష్మణ్,జిల్లా మత్స్యశాఖ అధికారిని కీర్తి, గాజులరామారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు యాదగిరి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దుర్గయ్య,పాక్స్ డైరెక్టర్ పరిశే శ్రీనివాస్ యాదవ్,డివిజన్ అధ్యక్షులు విజయ రాంరెడ్డి,సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్,శ్రీనివాస్ యాదవ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు..





## ఘనంగా జల్దా రాఘవులు జన్మదిన వేడుకలు..

తెలుగు వెలుగు ప్రతినిధి

గాంధీనగర్ సంక్షేమ సంఘం మాజీ అధ్యక్షులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జల్దా రాఘవులు జన్మదిన వేడుకలు మంగళవారం గాంధీనగర్ కమిటీ హాల్ వద్ద కుటుంబ సభ్యులు,స్థానికులు,పార్టీ నాయకుల మధ్య ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికలకు చీరలు పంపిణి చేశారు.పాల్గొన్న పలువురు తెచ్చిన కేకును ఆయనతో కట్ చేయిస్తూ శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు స్థానిక ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ రాఘవులు నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు,యువజన నాయకులు పాల్గొన్నారు..



## ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు తన వంతు కృషి...

### కార్పొరేటర్ దొడ్ల

తెలుగు వెలుగు ప్రతినిధి

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉషముళ్ళపూడి ప్రధాన రహదారి ఎల్లమ్మచెరువు వద్ద జరుగుతున్న రోడ్డు విస్తరణ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎల్లమ్మ చెరువు వద్ద ప్రధాన రహదారిలో ఇటీవల జరుగుతున్న రోడ్డు విస్తరణ మరియు పైప్ లైన్ నిర్మాణ పనులు వల్ల వాహనదారులకు ఇబ్బంది ఏర్పడిందని అన్నారు. అతి త్వరలోనే నిర్మాణ పనులన్నీ పూర్తిచేసి ట్రాఫిక్ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తూ, ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## అధికారులపై దాడి హేయమైన చర్య:

### ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్.

తెలుగు వెలుగు ప్రతినిధి

వికారాబాద్ జిల్లా( కొడంగల్) లగచర్ల గ్రామంలో ఫార్మా కోసం భూసేకరణకై వెళ్లిన కలెక్టరేట్ కార్యాలయ అధికారులపై దాడి చేయడం హేమమైన చర్య అని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు దాడిని నిరసిస్తూ మంగళవారం గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ లోని కుత్బుల్లాపూర్ మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో కార్యాలయ సిబ్బందితో కలిసి నల్ల రిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారిదిగా ఉండే అధికారుల పై దాడిని సభ్య సమాజం అసహ్యించుకుంటుందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన చూడలేక, అభివృద్ధిని ఓర్వలేని మూరు?లు ఈ దాడికి పాల్పడుతున్నారని విమర్శించారు.వెంటనే విచారణ జరిపి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.ప్రతిపక్షాలు రైతులను,ప్రజలను రెచ్చగొడుతున్నారని వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు. సి కుత్బుల్లాపూర్ నియోజక వర్గ నాయకులు ఎం.జనార్ధన్,నాయకులు సమ్మయ్య యాదవ్,శ్రీను తదితరులు పాల్గొని నిరసనకు మద్దతు తెలియజేశారు..




## మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ ను కలిసిన నియోజకవర్గ ప్రజలు:

తెలుగు వెలుగు ప్రతినిధి

మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలువురు నాయకులు,పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు,ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి,వివిధ కాలనీలలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు.పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం,కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.పలువురు మాజీ ఎమ్మెల్యే కి పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆలయ కమిటీ వారు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ ని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి కమిటీ సభ్యులు ఇంద్రసేన గుప్తా,శ్రీరాములు,యాదగిరి,నరసింహారెడ్డి,సురేష్ తదితరులు పాల్గొన్నారు..



## శ్రీ ఉమామహేశ్వరి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన

### ఎమ్మెల్యే కృష్ణారావు...

### వేధ పండితులచే ఆశీర్వాదం పొందిన ఎమ్మెల్యే కృష్ణారావు...

తెలుగు వెలుగు ప్రతినిధి

కూకట్పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు అచ్చంపేట చారిత్రాత్మక ఆలయమైన శ్రీ ఉమామహేశ్వరి అమ్మవారి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి దర్శనం తర్వాత ఎమ్మెల్యే మాధవరంకు వేద పండితులు తమ ఆశీర్వచనాలు అందించారు. శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఉమామహేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తుముకుంట మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ నేత ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ కి పలు ఆహ్వానాలు,వినతులు..

తెలుగు వెలుగు ప్రతినిధి

పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు,ప్రజలు,నాయకులు,అభిమానులు, కార్యకర్తలు,సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ని కలిసి పలు వినతులు,ఆహ్వాన పత్రికలు అందజేయగా సానుకూలంగా స్పందించారు..





## కృత్రిమ మేధస్సుతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు :

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..

తెలుగు వెలుగు ప్రతినిధి

కృత్రిమ మేధస్సుతో విద్యార్థులు బంగారు భవితకు బాటలు వేసుకోవచ్చని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సూచించారు.మంగళవారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి గాంధీనగర్ లోని ఠాగూర్స్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బేస్డ్ కంప్యూటర్ ల్యాబ్"ను పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ బండారు సాయికుమార్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యావ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పునికి పుచ్చుకొని విద్యార్థులు ఎదగాలని అన్నారు.కృత్రిమ మేదస్సుతో విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయవచ్చని రానున్న రోజుల్లో ప్రతి రంగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తప్పనిసరి కానుందన్నారు.విద్యార్థులు చిన్ననాటి నుంచే పుస్తకాలతో పాటు కంప్యూటర్ విద్య తోపాటు,శాస్త్ర సాంకేతిక రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలధిరోహించాలని ఆకాంక్షించారు.కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సహాయంతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు నాంది పలికిన ఠాగూర్స్ పాఠశాల యాజమాన్యానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ ప్రొఫెసర్ డాక్టర్ ఇందిరా రాణి,ఐటిఐ కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఐటిఐ గెజిటెడ్ ఆఫీసర్స్ అధ్యక్షులు శ్రీనివాస్,ఆగర్ సైబర్ ఎక్స్ సంస్థ ఐటీ డైరెక్టర్ సుమన్,పాఠశాల డైరెక్టర్ నేహా బండారు,బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎర్వ శంకరయ్య,సీనియర్ నాయకులు అబ్దుల్ ఖాదర్,జల్దా లక్ష్మీనాథ్,రహీం, కార్తీక్ గౌడ్,ఎర్వ సాయి,సతీష్ గట్టోజి,బాలునేత,రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్,వెలుగు ఎడ్యుకేషన్ ట్రస్ట్ ప్రతినిధి ఇక్కుర్తి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు..





# సమగ్ర సర్వేలో వ్యక్తిగత వివరాలు ఎందుకు

## ప్రజలకు అనుమానాలు రావడం సహజం

## సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**వరంగల్,నవంబర్12తెలుగు వెలుగు:**

సమగ్ర ఇంటింటి సర్వేలో వ్యక్తిగత వివరాలు చెప్పాల్సిన అవసరం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ఇన్ని ప్రశ్నలతో ప్రజల వద్దకు వెళితే వారు సహజంగానే అనుమానిస్తారని అన్నారు. మంగళవారం గార్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కులగణన కోసమే సర్వే చేయాలన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతోన్మాద రాజకీయాలను ప్రోత్సహిస్తున్నదని, మైనార్టీ నాయకులను అణిచివేస్తున్నదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో సాధ్యం కాని హామీలిచ్చి ప్రజలకు మొండి చేయి చూపిస్తున్నదన్నారు. ఆరు గ్యారెంటీలు, 420 హామీలు ఎప్పుడో అమలు చేస్తారో కాంగ్రెస్ పార్టీకే తెలియని పరిస్థితి నెలకొందన్నారు. రైతులకు హామీ ఇచ్చిన రైతు భరోసా, రూ. రెండు లక్షల రుణమాఫీ కూడా చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్‌లో ఏ మంత్రి ఏం మాట్లాడుతారో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 11 నెలలైనా ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని తమ్మినేని అన్నారు.



# రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట

## పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తాం

## ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడి

**హైదరాబాద్,నవంబర్12తెలుగు వెలుగు:**

రాష్ట్రంలో ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గ్లోబల్ లాజిక్ సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. 'అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం. గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌లో నెలకొల్పు తున్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం తగిన తోడ్పాటునందిస్తోంది. బహుళజాతి కంపెనీలే కాకుండా ఎంఎస్ఎంఈలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 12 శాతానికి చేరాయి. వచ్చే ఐదేళ్లలో 20శాతానికి ఐటీ ఎగుమతులను పెంచేలా ప్రణాళిక రూపొందించాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం. మలేసియాలోని తెలుగువాళ్లు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.



# పిరాయింపు ఎమ్మెల్యేల కేసులో ముగిసిన వాదనలు

## తీర్పును రిజర్వ్ చేసిన రాష్ట్ర హైకోర్టు

## తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ

**హైదరాబాద్,నవంబర్12తెలుగు వెలుగు:**

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తీర్పును తెలంగాణ హైకోర్టు రిజర్వ్ చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. వాదనలు పూర్తి కావడంతో మంగళవారం తీర్పును రిజర్వులో పెట్టింది. దీంతో తెలంగాణ హైకోర్టు నిర్ణయంపై రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. గతేడాది నవంబర్ నెలలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి ఆ తర్వాత అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీలోకి వెళ్లిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలు దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిలపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై షెడ్యూల్ ఖరారు చేయాలని అసెంబ్లీ కార్యదర్శికి హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు సింగిల్ బెంచ్ ఆదేశాలను అసెంబ్లీ కార్యదర్శి డివిజన్ బెంచ్‌లో సవాల్ చేశారు. స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేసే అధికారం న్యాయస్థానాలకు లేదని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ క్రమంలో అసెంబ్లీ స్పీకర్ దాఖలు చేసిన పిటిషన్?పై సోమవారం (నవంబర్ 12) ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం.. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్?పై తీర్పును రిజర్వ్ చేసింది. దీంతో న్యాయస్థానం ఎలాంటి తీర్పు వెలువరిస్తుందోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.



# సూపర్ సిక్స్ పథకాలకు పెద్దపీట


## ఆర్థికంగా వెనకబడ్డ మహిళలకు చేయూత

## నెలకు 1500 రూపాయాల ఆర్థిక సాయం

## రూ.3341.82 కోట్ల బడ్జెట్‌లో కేటాయింపు

**అమరావతి,నవంబర్12తెలుగు వెలుగు:**

చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలకు బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయింపులు చేసింది. ఇప్పటికే గ్యాస్ పథకాన్ని ప్రారంభించగా మరో పథకాన్ని పట్టాలకెక్కించారు. అందులో భాగంగా 19 ఏళ్ల నుంచి 59 ఏళ్ల మధ్య ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన మహిళలకు నెలకు రూ. 1500 చొప్పున ఆర్థిక సాయం అందించ నుంది. అందుకోసం ఈ ఆర్థిక సంవత్సరానికిగాను రూ.3341.82 కోట్లను బడ్జెట్‌లో కేటాయించింది. మహిళలకు ఆర్థిక సహకారం పేరుతో ఈ నిధులను కేటాయించారు. ఎస్సీ మహిళలకు రూ.1198.42 కోట్లు, ఎస్టీ మహిళలకు రూ. 330.10 కోట్లు, బీసీ మహిళలకు రూ. 1099. 78 కోట్లు, మైనార్టీలకు రూ. 83.79 కోట్లు, ఆర్థికంగా వెనుక బడిన వారికి రూ. 629. 37 కోట్ల నిధులను కేటాయించారు. ఇప్పటికే పలు హామీలను అమలు చేస్తుంది. ఇటీవల ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని అమలు చేసింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆంధ్ర ఓటరు కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. ఆ క్రమంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వరుసగా అమలు చేస్తూ వస్తుంది. అలాగే ఈ ఏడాది మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని సైతం ప్రారంభిస్తున్నట్లు తెలిపింది. మరోవైపు గత జగన్ ప్రభుత్వ హయాంలో.. పలు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలకు కోట్లాది రూపాయిలు ఇచ్చింది. అదీ కూడా అప్పు చేసి మరి ఇలా ప్రభుత్వం ఇవ్వడంతో.. ఖజానా ఖాళీ కావడం దేవుడెరుగు. ఈ పథకాల కోసం తెచ్చిన నగదుకు వడ్డీలకు వడ్డీలు భారీగా పెరిగిపోయాయి. దీంతో ప్రభుత్వం వద్ద పైసా నగదు లేన్న సంగతి అందరికీ తెలిసిందే. అలాంటి వేళ.. చంద్రబాబు ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ ముందుకు వెళ్తుంది. ఆ క్రమంలో ఎన్నికల వేళ ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను వరుసగా ఒకదాని తర్వాత ఒకటిగా చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తూ ముందుకు వెళ్తుంది. మరోవైపు ఓట్ ఆన్ అకౌంట్ బ్జడెట్ ఈ నవంబర్ మాసాంతంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో సోమవారం రాష్ట్ర అసెంబ్లీలో కొత్త బ్జడెట్‌ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. అందులోభాగంగా సూపర్ సిక్స్ పథకాలతోపాటు రాష్ట్రాభివృద్ధికి సైతం భారీగా నిధులు కేటాయించిన సంగతి తెలిసిందే. ఇదిలావుంటే సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎన్డీఏ శాసనసభాపక్ష సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ రిలయన్స్ తో చేసుకున్న ఒప్పందం రాష్ట్రానికి లబ్ది చేకూరుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 500 సిబిజి ప్లాంట్‌లను మూడేళ్లలో పూర్తిచేస్తామన్నారు. దీని ద్వారా యువతకు ఉపాధి కల్పనతో పాటు రైతుకు లీజు పాలసీ ద్వారా



రూ.30 వేల చొప్పున వచ్చేలా ప్రణాళిక వేస్తున్నామన్నారు.' 500 సిబిజి ప్లాంట్‌లు రానున్న మూడు సంవత్సరాల్లో పూర్తిచేసేలా రిలయన్స్ తో ఎంవోయూ చేసుకున్నాం. దీని వల్ల 130 కోట్ల మేర ఒక్కో ఎ÷-లాంట్ కు 65వేల కోట్లు తో ప్రాజెక్టు కార్యరూపం దాల్చుతుంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను తీసుకువస్తున్నాం. ఏపి 'ది స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అయితే రిలయన్స్ 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' చేయాలి. 25 సంవత్సరాల్లో 57వేల 650 కోట్లు బెనిఫిట్ వస్తుంది. ఒక్కో రైతుకు 30 వేలు లీజ్ ఇచ్చేలా పాలసీ తెస్తున్నాం. ఏడాదికి 39 లక్షల మెట్రిక్ టన్నుల ప్రొడక్షన్ సిబిజికి వస్తుంది. దీని వల్ల ఇండస్ట్రియల్ గ్రోత్ భారీగా పెరగనుంది. 500ఎ÷-లాంట్ లు పూర్తిచేస్తే రిన్యూవబుల్ ఫ్యూయల్ 9 లక్షల 35వేల ఎల్‌సిబిలకు రిప్లేస్‌మెంట్ వస్తుంది. 110 లక్షల మెట్రిక్ టన్నులు ఫెర్మెంటెడ్ ఆర్గానికి మెన్యూర్ వల్ల కెమికల్ ఫెర్టిలైజర్స్ వాడకం తగ్గుతుంది. రాష్ట్రంలో క్లీన్ ఎనర్జీ పాలసీ 2024 ఇప్పటికే తీసుకువచ్చాం. 10 లక్షల కోట్లు పెట్టుబడులు ఈ పాలసీ ద్వారా ఆకర్షించాలని భావించాం. పాలసీ ద్వారా 7.5 లక్షల ఉద్యోగాలు అనుకుంటే

# జగన్ అక్రమాస్తుల కేసు వ్యవహారం

## మరో బెంచ్‌కు బదిలీ చేసిన సిజెఐ ధర్మాసనం

**న్యూఢిల్లీ,నవంబర్12తెలుగు వెలుగు:**

వైకాపా అధ్యక్షుడు జగన్ అక్రమాస్తుల కేసు వ్యవహారంలో సుప్రీంకోర్టులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెదేపా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను సీజేఐ ధర్మాసనం మరో బెంచ్‌కు మార్చింది. జగన్ బెయిల్ రద్దు చేయాలని, విచారణను హైదరాబాద్ నుంచి మార్చాలని తెదేపా ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు గతంలో వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ధర్మాసనం విచారణ జరిపి పిటిషన్లపై విచారణ బెంచ్‌ను మార్చింది. సీజేఐ ధర్మాసనంలో జస్టిస్ సంజయ్‌కుమార్ సభ్యుడిగా ఉన్నారు. విచారణ ప్రారంభం కాగానే.. ఈ పిటిషన్లు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవి అని జగన్ తరఫు న్యాయవాది రంజిత్‌కుమార్ తెలిపారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో కౌంటర్ దాఖలు చేసేందుకు తమకు కూడా కొంత సమయం కావాలని సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోరారు. ఈ క్రమంలో జస్టిస్ సంజయ్ కుమార్ 'నాట్ బిఫోర్ మీ' అనడంతో రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్లను మరో ధర్మాసనానికి సీజేఐ బదిలీ చేశారు. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వంలోని ధర్మాసనం ముందు డిసెంబర్ 2న విచారణకు పంపాలని రిజిస్ట్రీని ఆదేశించారు.

# అరెస్టులతో అడాయిని ఆపలేరు

## రైతులను తీవ్రవాదులుగా చూస్తారా

## ఎక్స్ వేదికగా కెటిఆర్ ఆగ్రహం

**హైదరాబాద్,నవంబర్12తెలుగు వెలుగు:**

అరెస్టులతో లగచర్ల లడాయిని ఆపలేరని, బెదిరింపులతో రైతులను భయపెట్టలేరని భారాసకార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. కొడంగల్ నియోజకవర్గంలో సోమవారం చోటుచేసుకున్న ఘటన నేపథ్యంలో జరిగిన అరెస్టులపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. అర్ధరాత్రి 300 మంది పోలీసులను పంపి రైతులను అరెస్ట్ చేస్తారా..? అని ప్రశ్నించారు. రైతులను తీవ్రవాదులు అనుకుంటున్నారా? ఇదేనా ప్రజాస్వామ్య పాలన.. రైతు సంక్షేమ పాలన? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ తీరు అమానుషమని ఆ పార్టీకి చెందిన మరో సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. లగచర్ల వాసులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 300 మంది పోలీసులు గ్రామానికి చేరుకొని అరెస్టు చేయడం దారుణమన్నారు.



# పత్తిపై ఆంక్షలు ఎత్తేయాలి

## మిల్లు ముందు రైతులు ధర్నా

**నల్లగొండ,నవంబర్12తెలుగు వెలుగు:**

పత్తి పంటను ఎటాంటి టార్గెట్ లేకుండా సీసీఐ అధికారులు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ నల్లగొండ జిల్లా మర్రిగూడ మండలంలోని పత్తి రైతులు మంగళవారం సాయంత్రం యరగండ్లపల్లిలోని శ్రీలక్ష్మీనర్సింహస్వామి కాటన్‌మిల్లు దగ్గర రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వరసగా మూడు రోజుల నుంచి పత్తి కొనుగోళ్లు జరగలేదని, తిండి తిప్పలు లేకుండా సీసీఐ కేంద్రం వద్ద పడిగాపులు గాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మొన్నటి వరకు తేమశాతం పేరుతో అధికారులు పత్తిని కొనకుండా ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. ఇప్పుడేమో రోజుకు 1200 నుంచి 1500 క్వింటాళ్ల వరకే కొంటామని చెప్పి టా÷-గ్గ÷ట్ అయిపోయిందంటూ గేటుకు తాళం వేస్తున్నారని వాపోయారు. పత్తిని తీసుకొచ్చిన వాహనాలకు వెయిటింగ్ ఛార్జీ పడటమే కాకుండా తేమశాతం కూడా పెరిగి తాము తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. సీసీఐ అధికారులు నిబంధనలు లేకుండా పత్తిని కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. వందల మంది రైతులు రాస్తారోకో చేయడంతో వాహనాలు భారీగా నిలిచి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ధర్నాను విరమింపజేశారు.

# సజ్జల భార్గవ్ రెడ్డిపై లుకౌట్ నోటీసులు ?

**అమరావతి,నవంబర్12తెలుగు వెలుగు:**

పలువురు కీలక వైఎస్సార్సీపీ నేతలకు ఏపీ పోలీసులు షాకిచ్చారు. ఆ పార్టీ సోషల్ మీడియా చీఫ్ సజ్జల భార్గవ్ రెడ్డి, అర్జున్ రెడ్డి, మరి కొంతమందిపై లుక్ అవుట్ సర్క్యులర్ జారీ చేశారు. గత శుక్రవారం హైదరాబాద్ లోని మణికొండ వద్ద భార్గవ్ రెడ్డి కదలికలను పోలీసులు ట్రేస్ చేశారు. గురువారం ఎల్వోసీ జారీ చేశారు. భార్గవ్ రెడ్డి పై ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ నెల 8న పులివెందులలో వర్రా రవీందర్ రెడ్డితో పాటు సజ్జల భార్గవరెడ్డి, అర్జున్ రెడ్డిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో భార్గవ్ పై పలు క్రిమినల్ కేసులు ఉన్న నేపథ్యంలో విదేశాలకు పారిపోయే అవకాశం ఉందనే అనుమానంతో పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. వర్రా రవీందర్ రెడ్డి వాంగ్మూలంతో వీరిద్దరి కోసం ప్రత్యేక ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి.

# చంద్రబాబు ఎన్ని కేసులు పెట్టినా భయపడం :

## మాజీ మంత్రి అంబటి రాంబాబు

**అమరావతి, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

సోషల్‌మీడియా కార్యకర్తలకు వైసీపీ అండగా ఉంటుందని మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. ఆనాడు ఎమ్మెల్యేలను లాగేసుకుని వైఎస్ జగన్‌ను ఒంటరి చేయాలనే ప్రయత్నం చేసి చంద్రబాబు భంగపడ్డారని అన్నారు. ఇప్పుడు మళ్లీ వైసీపీ సోషల్‌మీడియాను బయపెట్టాలని కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబుకు మళ్లీ భంగపాటు తప్పదని చెప్పారు. చంద్రబాబు ఎన్ని కేసులు పెట్టినా సరే వైసీపీ కార్యకర్తలు భయపడరని స్పష్టం చేశారు. గుంటూరు జైలులో ఉన్న వైసీపీ సోషల్‌మీడియా యాక్టివిస్ట్‌లు మేక వెంకట్రామిరెడ్డి, కళ్లం హరికృష్ణ రెడ్డి, పానుగంటి చైతన్యను పేర్ని నాని, ఎమ్మెల్యే లేళ్ల అప్పిరెడ్డితో కలిసి అంబటి రాంబాబు పరామర్శించారు. అనంతరం అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడుతూ.. వర్రా సుధారాణి దంపతులను పోలీసులు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. మహిళ అని కూడా చూడకుండా పోలీసులు టార్చర్ చేస్తున్నారని మండిపడ్డారు. వర్రా రవీందర్ రెడ్డిని అర్ధరాత్రి ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. ముసుగు వేసి మీడియా ముందు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఏపీలో పౌర హక్కులు ఏమవుతున్నాయని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ జగన్ కుటుంబసభ్యులపై ఐటీడీపీ సోషల్‌మీడియాలో చాలా దారుణంగా పోస్టులు పెడుతున్నారని అంబటి రాంబాబు మండిపడ్డారు. వాటిపై వైసీపీ నేతలు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ వాళ్లే ఫేక్ అకౌంట్లతో అక్రమ పోస్టింగ్‌లు పెడుతున్నారని తెలిపారు. పోలీసులు అక్రమంగా నిర్బంధించి వైఎస్ జగన్, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేల పేర్లు చెప్పమని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. చట్టాన్ని పాటించకపోతే సర్వనాశనమవుతారని హెచ్చరించారు. వైసీపీ సోషల్‌మీడియా కార్యకర్తలకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. ఇదే విషయమై తొందరలోనే సుప్రీంకోర్టు, రాష్ట్ర గవర్నర్‌ను ఆశ్రయిస్తామని తెలిపారు.



# కలెక్టర్ పై దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర నవంబర్ 12:**


భూసేకరణకై ప్రజాభిప్రాయ సేకరణ కొరకు వెళ్ళిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఇతర అధికారులపై ప్రజల దాడిని ఖండిస్తూ,మంగళవారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలోని హత్నూర తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు దరించి,కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఫర్వీన్ షేక్, మాట్లాడుతూ అధికారులపై దాడులు చేయడం సరైన విధానం కాదని ఏదైనా ఉంటే కూర్చొని చర్చించుకోవాలి తప్ప దాడికి పాల్పడం మంచిది కాదన్నారు. ఏది ఏమైనా కలెక్టర్ పై దాడి చేసిన వారిని ఎవరిని వదిలిపెట్టకూడదని చట్టపరంగా దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరిని శిక్షించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ దావూద్ హైమద్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా దిశా కమిటీ మెంబర్ గావడ్ల నందు నియామకం

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 తెలుగు వెలుగు:**

వికారాబాద్ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ దిశా కమిటీ సభ్యులుగా వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు నియామకం అయ్యారు.ఇట్టి అవకాశం కల్పించిన భారత ప్రభుత్వ విప్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డికి, బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కోకట్ మాధవరెడ్డికి పార్టీ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మొదటిరోజు జరిగిన దిశా కమిటీ సమావేశంలో ధారూర్ మండల కేంద్రంలో వరి కొనుగోలు కేంద్రం కచ్చితంగా ఏర్పాటు చేయాలనీ కోరారు.




# లగచార్లలో జిల్లా కలెక్టర్, అధికారులపై జరిగిన దాడి లో బిఆర్ఎస్ నాయకులు ఉద్దేశాపూర్వకంగా సహకరించారని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 12 తెలుగు వెలుగు :**

రైతులతో మాట్లాడటానికి తీసుకెళ్లి జిల్లా స్థాయి అధికారులపై దాడికి పాల్పడ్డ బీఆర్ఎస్ నాయకులు సురేష్.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీష్ రావు, కేసీఆర్ సూచనలతోనే దాడులు జరిగాయని ఆయన మండిపడ్డారు.రాష్ట్రంలో రోజురోజుకు బీఆర్ఎస్ ఉనికి కోల్పోవడంతోనే ఇలాంటి దాడులకు ఆద్యం పోస్తున్నారని, ప్రజలు తగిన బుద్ధి చెప్తారు అన్నారు.

రైతులపై తమకు కూడా ప్రేమ ఉందని, వారికి ఎక్కడ అన్యాయం జరగకుండా తగిన విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరును ఓర్వలేకనే బీరాస్ పార్టీ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చాలా సందర్భాలలో రైతుల నుండి భూసేకరణ చేసినప్పటికీ ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ జరగలేదని, ఈ సంఘటన చాలా బాధాకరమని ఎమ్మెల్యే కాల యాదయ్య తెలిపారు.జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులపై రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా ప్రస్తుతం దాడులు జరగడం విశారకరామని దాడులకు పాల్పడిన వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నారు. రైతులకు ప్రభుత్వం తగు న్యాయం చేస్తుందని అన్నారు.



# కలెక్టర్ పై దాడిని ఖండిస్తూ హుజురాబాద్ రెవెన్యూ ఉద్యోగుల నిరసన.

**( తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 12 )**

వికారాబాద్ కలెక్టర్ జైన్,అదనపు కలెక్టర్ల పై సోమవారం జరిగిన దాడిని ఖండిస్తూ మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ముందు రెవెన్యూ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేయడం సరికాదని, ప్రభుత్వం చెప్పిన పనులు మాత్రమే ఉద్యోగులు చేస్తారని,స్వతంత్రంగా చేయరని వారు అన్నారు.ఇలాంటివి మరోసారి పునరావృతం కాకూడదని వారు పేర్కొన్నారు..నిరసన కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా హుజురాబాద్ తాసిల్దార్ కె కనుకయ్య, ఆర్. ఐ లు రంజిత్ రెడ్డి, శేఖర్,రెవెన్యు సిబ్బంది రౌతు రాజ్ కిరణ్,తదితరులు పాల్గొన్నారు.




# కులగణన సర్వేను పరిశీలించిన జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ స్వప్న

**తెలుగు వెలుగు ప్రతినిధి హత్నూర నవంబర్ 12:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగనన ఇంటింటి సర్వేను ప్రణాళిక బద్ధంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ,హత్నూర ప్రత్యేక అధికారి స్వప్న అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గుండ్ల మాచనూర్, గ్రామంలో కులగణన సర్వేను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర సర్వే ఇంటింటికి వెళ్లి పకడ్బందీగా సర్వే నిర్వహించాలని కోరారు.ప్రజలు అనేక సందేహాలు వ్యక్తం చేస్తుంటారని అందుకు ఎన్యుమరేటర్ల బాధ్యతయుతంగా నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని ఆమె సూచించారు. సర్వే చాలా మంచి కార్యక్రమం ప్రజలు సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఆమె అన్నారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లే విధంగా కృషి చేయాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్ సర్వే నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

**నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయం ముందు నిరాసన తెలిపిన ఆర్డీవో కార్యాలయ అధికారులు మరియు రెవెన్యూ సిబ్బంది**

**తెలుగు వెలుగు ప్రతినిధి నర్సాపూర్ నవంబర్ 12:**

భూసేకరణకై ప్రజాభిప్రాయ సేకరణ కొరకు వెళ్ళిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ఇతర అధికారులపై ప్రజల దాడిని ఖండిస్తూ, కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేనియెడల రెవెన్యూ అధికారుల సంఘం ఆధ్వర్యంలో భారీ నిరాశన కార్యక్రమాలు చేపడతామని మంగళవారం రోజు జిల్లా నర్సాపూర్ ఆర్డిఓ కార్యాలయం ముందు ఆర్డీవో కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది నల్ల బ్యాడ్జీలు దరించి,కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ మాట్లాడుతూ జిల్లాస్థాయి ఉన్నత అధికారులపై ప్రజలు దాడులు చేయడం సరైన విధానం కాదని ఏమైనా సమస్యలు ఉంటే సామరస్యంగా చర్చించుకోవాలి తప్ప దాడికి పాల్పడం మంచిది కాదన్నారు. ఏది ఏమైనా వికారాబాద్ జిల్లా కలెక్టర్ పై దాడి చేసిన వారిని ఎవరిని వదిలిపెట్టకూడదని చట్టపరంగా దాడికి పాల్పడిన ప్రతి ఒక్కరిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మరోసారి ఇలాంటి సంఘటనలు దేశంలోనే ఎక్కడ జరగకుండా ప్రభుత్వాలు తగు జాగ్రత్తలో పాటు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ డి ఏ ఓ సహాదేవ్ తోపాటు నర్సాపూర్ ఆర్డిఓ కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర మంత్రులకు ఆహ్వానం....

**అన్నపురెడ్డిపల్లి: నవంబర్ 12 (తెలుగు వెలుగు ప్రతినిధి)**

బిఅన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్ ప్రాంగణంలో జిల్లా విధ్యాశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 18,19,20 తేదీలలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి వైజ్ఞానిక సదస్సుకు రావలసిందిగా కోరుతూ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ కోపరేటివ్ చేనేత శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు నీ, రెవెన్యూ గృహ నిర్మాణం పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ని కలసి ఆహ్వాన పత్రికలను అందిస్తున్న అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ.





# తప్పులు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలి:

**ఉమ్మడి జిల్లాల ఓటరు జాబితా పరిశీలకులు కె.సురేంద్ర మోహన్**

**తెలంగాణ తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 12**

తప్పులు లేని స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని ఉమ్మడి జిల్లాల ఓటరు జాబితా పరిశీలకులు కె.సురేంద్ర మోహన్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వరరావు లతో కలిసి ఎన్నికల అధికారులు, సహాయ ఓటరు నమోదు అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమన్వయంతో స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని అన్నారు. రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ కేంద్రానికి తమ ఏజెంట్లను నియమించాలని, జాబితా రూపకల్పన పై అధికారుల సమన్వయంతో పని చేయాలని, 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా కృషి చేయాలని తెలిపారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు నమోదుకు అర్హులని, పి.వి.టి.జి. గ్రామాలలో ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, స్వీప్ కార్యక్రమాలలో భాగంగా కళాశాలలో అంబాసిడర్లను నియమించి ప్రచారం నిర్వహించాలని, గిరిజన ప్రాంతాలలో స్వయం సహాయక సంఘాల ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ స్థాయి అధికారులను నియమించడం ?జరిగిందని, ఈనెల 28వ తేదీ వరకు ఓటరు నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 9, 10 తేదీలలో అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ శిబిరం నిర్వహించడం జరిగిందని తెలిపారు. తుది ఓటరు జాబితాను జనవరి 6, 2025 రోజున ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు మొదటిసారిగా జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన ఓటరు జాబితా పరిశీలకులకు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులు, విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# జిల్లా కలెక్టర్, ఉద్యగుల పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి: ఉద్యోగ సంఘాల నాయకులు

**తెలుగు వెలుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ : 12**

ఆసిఫాబాద్ : వనపర్తి జిల్లాలో దుద్యాల మండలంలో భూసేకరణలో భాగంగా ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, రాజస్వ మండల అధికారి, తహసిల్దార్ లపై దాడికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఉద్యోగ సంఘాల నాయకులు కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన ఆవరణలో అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారులపై దాడికి పాల్పడ్డారని, ఈ నేపథ్యంలో సామాన్య ఉద్యోగికి భద్రత లేదని, అధికారులపై దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు, ఉద్యోగుల మనోధైర్యం దెబ్బతినకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ల సంఘం నాయకులు మధుకర్, ప్రమోద్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, పంచాయతీరాజ్ ఉద్యోగులు, కలెక్టరేట్ లోని అన్ని విభాగాల, శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.





# నర్సాపూర్ రాయరావ్ చెరువులో చేప పిల్లలు వదిలిన స్థానిక ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్**

**నర్సాపూర్ నవంబర్ 12 తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిది**

. మంగళవారం రోజు నరసాపూర్ పట్టణ సంపంలోని రాయరావు చెరువులో చేప పిల్లలను వదిలిన స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్ వైస్ చైర్మన్ నయీముద్దీన్ తోపాటు నాయకులు దుర్గాప్ప గారి సత్యం గౌడ్ శివకుమార్ జ్ఞానేశ్వర్ శేఖర్ రాకేష్ గౌడ్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కొండి కుమార్ ముదిరాజ్ సంఘం నాయకులు మరియు వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు



# శ్రీవారికి రూ. 4. 82 కోట్లు ఆదాయం

**తిరమల, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో కేవలం ఒక కంపార్టుమెంట్‌లో మాత్రమే స్వామిదర్శనానికి వేచియున్నారు. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 73,917 మంది భక్తులు దర్శించుకోగా 25,161 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తుల సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 4. 82 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా ఎస్.సత్య నారాయణ ప్రమాణం రాష్ట్ర దేవాదాయ శాఖ సెక్రటరీ, కమిషనర్ ఎస్.సత్యనారాయణ టీటీడీ ధర్మకర్తల మండలి ఎక్స్ అఫిషియో సభ్యుడిగా తిరుమల శ్రీవారి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయంలోని బంగారు వాకిలి వద్ద టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు.



# పంతాలకు పోవద్దని సిఎంకు ఆనాడు చెప్పా

## జీవనాధారం పోతుందన్న ఆందోళనలో రైతులు: అరుణ

**వికారాబాద్,నవంబర్12తెలుగు వెలుగు:**

ఫార్మాసిటీ విషయంలో పంతాలకు పోవద్దని గతంలోనే సీఎం రేవంత్‌రెడ్డికి తాను సూచించినట్లు భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు. భూములు ఇచ్చేందుకు రైతులు సిద్దంగా లేరని అన్నారు. తమ జీవనాధారం పోతుందని ఆందోళనలో వారు ఉన్నారని అన్నారు. పట్టా భూముల జోలికి వెళ్లొద్దని హెచ్చరించినట్లు గుర్తు చేశారు. ఈ మేరకు వికారాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'ఫార్మాసిటీ మాకొద్దని గతంలో రైతులు ధర్నా చేశారు. రైతులకు మద్దతుగా నేను ధర్నాకు వెళ్లినప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారు. ప్రాణాలు పోయినా సరే.. ఫార్మాసిటీ ఏర్పాటును అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఏవైనా పరిశ్రమలు పెట్టుకోమని రైతులు చెప్పారు. భూములు పోతే జీవనాధారాన్ని కోల్పోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత ప్యాకేజీ ఇచ్చినా.. భూములు ఇవ్వబోమని ఆనాడే తేల్చి చెప్పారని డీకే అరుణ తెలిపారు.ఇదిలావుంటే కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని భాజపా తీవ్రంగా ఖండిస్తోందని ఆ పార్టీకి చెందిన మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. రైతులపై అక్రమ కేసులు సరికాదన్నారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీకోసం భూములు సేకరించినప్పుడు అప్పుడు ప్రతిపక్షంలో ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని ఆయన గుర్తు చేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు.



# కులగణను అడ్డుకునేలా బీఆర్ఎస్ కుట్రలు

## టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్

**హైదరాబాద్,నవంబర్12తెలుగు వెలుగు:**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వేను అడ్డుకోవాలని బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి అద్దంకి దయాకర్ మండిపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిని విమర్శించడం బీఆర్ఎస్ నాయకులకు రివాజుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమగ్ర కులగణన జరిగితే వాళ్ళ ఆర్థిక, సామాజిక విషయాలు బయట పడతాయని అనుకుంటున్నారని.. అందుకే బీఆర్ఎస్ మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ సర్వే జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం విషం చిమ్ముతున్నారని విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఇతర కులాల పట్ల సర్వేను అడ్డుకోవాలని చూస్తున్న బీఆర్ఎస్ నాయకుల వైఖరి ఏంటో స్పష్టం ప్రజలకు అర్థం అవుతుందని అన్నారు. జనగణన జరిగితే రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టొచ్చో ఒక క్లారిటీ వస్తుందని.. అందుకే ప్రభుత్వం ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనాభా లెక్కల్లో కులం కాలం పెట్టాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో డిమాండ్ చేస్తోందని తెలిపారు.



# ఎపికి పెట్టుబడుల వెల్లువ

**రిలయన్స్ 65 వేల కోట్ల పెట్టుబడులు**

**500 ఆధునిక బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు**

**సిఎం చంద్రబాబు సమక్షంలో ఒప్పందం**

**రిలయన్స్‌తో రెండున్నర లక్షల మందికి ఉపాధి**

**అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్న సిఎం చంద్రబాబు**

**అమరావతి,నవంబర్12తెలుగు వెలుగు:**

ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. వరుసగా భారీ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. మొన్నటికి మొన్న టాటా గ్రూప్ ఐటి సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. తాజాగా రిలయన్స్ మరో భారీ పెట్టుబడితో ముందుకు వచ్చింది. రూ.65 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు రిలయన్స్ ఎనర్జీ ముందుకు వచ్చింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ, రిలయన్స్ ఇండస్ట్రీస్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలో 500 ఆధునిక బయోగ్యాస్ ప్లాంట్‌లను రిలయన్స్ ఏర్పాటు చేయనుంది. రిలయన్స్ పెట్టుబడులతో రాష్ట్రంలో 2.5 లక్షల మందికి ఉపాధి కలిగే అవకాశం ఉంది. గత నెలలో రిలయన్స్ ఛైర్మన్ ముకేష్ అంబానీ, రిలయన్స్ క్లీన్ ఎనర్జీకి నేతృత్వం వహిస్తోన్న అనంత్ అంబానీని లోకేష్ ముంబయిలో కలిశారు. గ్రీన్ ఎనర్జీ, క్లీన్ ఎనర్జీ రంగాలకు ఏపీ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను మంత్రి వారికి వివరించారు. ఏపీలో పెట్టుబడులకు పూర్తిస్థాయి రోడ్ మ్యాప్‌తో మంగళవారం సీఎం చంద్రబాబు సమక్షంలో అవగాహన ఒప్పందం కుదిరింది. రిలయన్స్ సంస్థతో ఒప్పందం కుదరడంపై సీఎం చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాభివృద్ధిలో ఇవాళ చాలా ముఖ్యమైన రోజు అని పేర్కొన్నారు. ప్రాజెక్టు మూడేళ్లలో పూర్తి కావాలని.. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని రకాలుగా సహకారం అందిస్తామన్నారు. ఒక్కో బయోగ్యాస్ ప్లాంట్‌ను రూ.131 కోట్లతో నిర్మిస్తారని చెప్పారు. 500 బయోగ్యాస్ ప్లాంట్లకు గాను రూ.65వేల కోట్ల పెట్టుబడులు



రానున్నాయని సీఎం చెప్పారు. ఈ భేటీలో సీఎం చంద్రబాబు, రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు తమ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని చంద్రబాబు రిలయన్స్ ప్రతినిధులకు భరోసా కల్పించారు. అనంతరం ఏపీలో రూ.65 వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ ఎనర్జీ గ్రూప్ అంగీకారం తెలిపింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు సమక్షంలో రిలయన్స్ ఎనర్జీ గ్రూప్, ఏపీ విద్యుత్ శాఖ మధ్య అగ్రిమెంట్ కుదిరింది. ఏపీలో రిలయన్స్ భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావడంపై మంత్రి నారా లోకేష్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం సంతోషంగా ఉందన్నారు. ఏపీకి రూ.65 వేల కోట్ల మేజర్ ప్రాజెక్ట్ రావడం ఆనందంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. వీటితో పాటు త్వరలోనే మరిన్ని పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు.

# అధికారులపై దాడిని బిఆర్ఎస్ ప్రోత్సహించదు

**ప్రభుత్వ నిర్ణయంతో అమాయక రైతులు బలి**

**బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వెల్లడి**

**వికారాబాద్,నవంబర్12తెలుగు వెలుగు:**

అధికారులపై దాడులను బిఆర్ఎస్ ఎప్పుడూ ప్రోత్సహించదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. వికారాబాద్ జిల్లాలోని లగచర్ల గ్రామంలో జిల్లా కలెక్టర్, రెవిన్యూ సిబ్బందిపై జరిగిన దాడి ఘటనపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. మంగళవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించిన ఆర్ఎస్పీ.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ అనాలోచిత చర్యల వల్ల అమాయక రైతులు బలవుతున్నారని విమర్శించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి.. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని విజయవంతంగా పాలించిన బీఆర్ఎస్ పార్టీ అధికారులపై దాడులను ప్రోత్సహించదని స్పష్టం చేశారు. అధికారులపై దాడికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఏదైనా కంపెనీ ప్రారంభించే ముందు స్థానిక రైతులతో మాట్లాడి నిర్ణయాలు తీసుకోవాలి.. కానీ రైతులు సీఎం రేవంత్ రెడ్డిని కలిసే అవకాశం లేకుండా పోయిందన్నారు. రైతులు రేవంత్ రెడ్డిని కలవానుకుంటుంటే ఆయన పోలీసులను అడ్డుకుపెట్టుకుంటున్నాడని విమర్శించారు. అధికారులను కవచంగా పెట్టి సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటున్నాడని అసహనం వ్యక్తం చేశారు. పేద రైతులు వందలాది సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తున్న భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని.. ఆరుగాలం కష్టపడి పంట కోతకొచ్చిన సమయానికి రైతులను అరెస్ట్ చేసి జైల్లో వేస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల గ్రామంలో కలెక్టర్, ఇతర ప్రభుత్వ అధికారులపై దాడికి కారణం సీఎం రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. నక్సల్ ప్రాంతంలో ఇంటర్నెట్ బంద్ చేయడం చూశాం.. కానీ రైతులు తమ భూముల కోసం కొట్లాడుతుంటే కొడంగల్‌లో ఇంటర్నెట్ బంద్ చేశారన్నారు. ఇంటర్ నెట్ బంద్ చేసి రైతులను



తీవ్రవాదులుగా, దేశ ద్రోహులుగా చూస్తున్నారా..? అనేది ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. తన సొంత నియోజకవర్గం కొడంగల్ కొలిమిలా మారితే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం ఢిల్లీ, కేరళ యాత్రలు చేస్తున్నాడని నిప్పులు చెరిగారు. రైతులను పరామర్శించి సంఘీభావం తెలిపేందుకు వస్తే మమ్మల్ని అడ్డుకున్నారని పోలీసుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. కాగా, వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో ఫార్మా కంపెనీ ఏర్పాటుపై ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు వెళ్లిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ సిబ్బంది మూకుమ్మడిగా దాడి చేసిన విషయం తెలిసిందే.

# ప్రజల ముసుగులో బిఆర్ఎస్ కుట్రలు

**లగచర్ల దాడి ఘటనలో అడ్డంగా దొరికిన బిఆర్ఎస్**

**ప్రజాప్రభుత్వాన్ని అస్థిరపరచే దుర్మార్గ చర్య**

**దోషులును కఠినంగా శిక్షించకుండ వదలబోం**

**కఠినంగా హెచ్చరించిన ఎంపిలు మల్లు రవి, చామల**

**హైదరాబాద్,నవంబర్12తెలుగు వెలుగు:**

లగచర్ల ఘటన వెనక బిఆర్ఎస్ కుట్ర స్పష్టంగా ఉందని, అడ్డంగా దొరికి పోయారని కాంగ్రెస్ ఎంపిలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డిలు అన్నారు. ప్రజా ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురిచేయాలని పథకం ప్రకారం బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవిఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు తిరుగుబాటు చేస్తున్నారని చూపించాలనే డ్రామాలో భాగంగానే కొడంగల్ ఘటన చేశారని ఆరోపించారు.మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలే బీఆర్ఎస్ నేతలకు సరైన గుణపాఠం చెప్తారన్నారు. నిర్మాణాత్మక సూచనలు చేయకుండా దాడులకు పాల్పడటం సరైంది కాదన్నారు. కొడంగల్ ఘటనలో బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తానే లేఖ రాస్తానని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు.కొడంగల్‌లో భూసేకరణపై వికారాబాద్ కలెక్టర్ గ్రామస్తులతో సమావేశం అయ్యేందుకు వెళ్లారని.. బీఆర్ఎస్ నేతల ఆదేశాలతో రైతుల ముసుగులో కలెక్టర్‌పై దాడి చేశారని.. దీనిపై అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత రాకపోవడంతో ఇలాంటి పనులు చేస్తూ ప్రజలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ఓడిపోయిన మాజీ ఎమ్మెల్యేకు నిమిషానిమిషానికి ఫోన్లు చేసి, మందు సేవించి కలెక్టర్‌పై దాడి చేశారన్నారు.ఇది సీఎం రేవంత్ రెడ్డిపై జరిగిన దాడి కాదని.. ప్రజాస్వామ్య పాలనపై జరిగిన దాడి అని తెలిపారు. కేసీఆర్ వైఫల్యాలపై కాంగ్రెస్ ఎప్పుడు హింస మార్గంలో పోరాటం చేయలేదని.. అహింస మార్గంలోనే తాము కేసీఆర్ పై పోరాడామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, కుటుంబ సభ్యుల మేలు కోసమే కేసీఆర్ పదేళ్లు ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు. దాడి చేయించి, కేటీఆర్ ఢిల్లీకి వచ్చి బీజేపీ పెద్దలతో అంతకుముందే ఉన్న చీకటి ఒప్పందంలో భాగంగా గతంలో బీజేపీ సహకరించిన విషయాలను గుర్తుచేసి అమృత్ భారత్ స్కాం అంటూ పిర్యాదు చేయడానికి వచ్చారని అన్నారు. బీజేపీ నేతలను రెచ్చగొట్టి.. రేవంత్ రెడ్డిపై బురదజల్లే ప్రయత్నం చేశారని తెలిపారు. ఏ ప్రాజెక్టు పనులైన టెండర్లు పిలిచే పనులు అప్పగిస్తారని.. ఆధారాలుంటే సీబీఐకి ఇవ్వాలన్నారు. రేవంత్ రెడ్డి సొంత బావమరిది అంటూ కేటీఆర్ ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కందుల ఉపేందర్ అమృత్ భారత్ పనుల్లో ఎలాంటి తప్పులు జరగలేదని చెప్తున్నారన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడుతున్నది కాంగ్రెస్ మాత్రమే అని స్పష్టం చేశారు. మహారాష్ట్రలో బీఆర్ఎస్ ఎందుకు పోటీ



చేయడం లేదో సమాధానం చెప్పాలన్నారు. మోడీ, అమిత్ షా ఆదేశాల మేరకు పోటీకి దూరంగా ఉన్నారన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా కాకుండా శత్రువులుగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఱాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం అడ్డుకునేలా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులు వ్యవహరిస్తు న్నారన్నారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అని విరుచుకుపడ్డారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతికత బీఆర్ఎస్‌కు లేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో కలెక్టర్లను, ఎస్పీలను, ప్రభుత్వ ఉద్యోగులను కూలీవారిలా ట్రీట్ చేశారని.. తాము అధికారుల్లాగా ట్రీట్ చేస్తున్నామన్నారు. మధుసూదనాచారి, బీఆర్ఎస్ నేతలు దాడికి గురైన వాళ్ళను చూడకుండా, దాడిని చేసిన వారిని చూడటానికి వెళు న్నారంటేనే ఆ పార్టీ వైఖరి ఏంటో స్పష్టం అవుతోందన్నారు. మహారాష్ట్ర ఎన్నికలకు రేవంత్ రెడ్డి డబ్బులు పంపిణీ చేస్తున్నారంటూ చేస్తున్న ఆరోపణలకు సాక్ష్యాలు బయటపెట్టాలని.. అంతేకాని ఇష్టానుసారంగా ఆరోపణలు చేయడంసరికాదన్నారు.వికారాబాద్ దాడి ఘటనను కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి ఖండించారు. కలెక్టర్, ఆర్డీవో స్థాయి అధికారులపై దాడులు దురదృష్టకరమని పేర్కొన్నారు. మంచి పనులు చేస్తున్న ప్రభుత్వాన్ని అడ్డుకునే యత్నం చేస్తున్నారని విపక్షాలపై మండిపడ్డారు. దాడిని ప్రోత్సహించిన వారంతా భారాస కార్యకర్తలుగా గుర్తించినట్లు వెల్లడించారు. కేటీఆర్.. తమ కార్యకర్తలను రెచ్చగొట్టి భూసేకరణ ప్రక్రియను ఆపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో ఆయన ఏం సందేశం ఇవ్వాలనుకున్నారని ప్రశ్నించారు. అధికారులపై దాడికి పాల్పడ్డ కారకులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

# ఉసిరి శివస్వరూపం.. .అందుకే కార్తీక దీపం

### కార్తీక మాసానికి, ఉసిరి మధ్య ఉన్న సంబంధం అంతాఇంతా కాదు.

**తిరుమల,నవంబర్12తెలుగు వెలుగు:**

కార్తిక మాసంలో ఉసిరికి ఎంతో ప్రాధాన్యత ఉంటుందని తెలిసిందే. కార్తిక మాసం వచ్చిందంటే చాలు చాలా మంది శైవ క్షేత్రాల్లో ఉసిరితో దీపాలను వెలిగిస్తుంటారు. ఇక కార్తిక పౌర్ణమి రోజు స్నానం చేసే నీటిలో ఉసిరి వేసుకొని స్నానం చేస్తారననే విషయం తెలిసిందే. పురాణాల ప్రకారం ఉసిరి చెట్టును ఈశ్వర స్వరూపంగా భావిస్తారు. అందుకే ఈ మాసంలో ఉసిరి చెట్టును పూజిస్తారు. ముఖ్యంగా ఉసిరి చెట్టు కింద దీపాలను వెలిగిస్తుంటారు. ఇలా చేయడం వల్ల కష్టాలన్నీ దూరమై మంచి జరుగుతుందని విశ్వసిస్తుంటారు. వ్యాస మహర్షి రచించిన శివమహాపురాణంలో ఈ విషయాలను వెల్లడించారు. ఇక ఉసిరికాయ అంటే లక్ష్మీదేవికి కూడా ప్రతిరూపమని భావిస్తుంటారు. అందుకే కార్తిక మాసంలో ఉసిరి దీపం వెలిగిస్తే లక్ష్మీదేవీ అనుగ్రహం లభిస్తుందని విశ్వసిస్తారు.ఇక కార్తిక పౌర్ణమి రోజున ఉసిరి దీపాలను వెలిగించడం ఎంతో మంచిదని చెబుతుంటారు. ఈ రోజు ఉసిరి దీపాన్ని వెలిగించడం వల్ల శ్రీ మహావిష్ణువు అనుగ్రహం కూడా లభిస్తుందని భక్తులు విశ్వసిస్తారు. అలాగే కార్తిక పౌర్ణమి రోజున ఉసిరి దీపాన్ని వెలిగిస్తే నవగ్రహ దోషాలు తొలగిపోతాయని చెబుతుంటారు. కార్తిక మాసంలో ఉసిరి దీపాన్ని వెలిగించే సమయంలో కొన్ని నియమాలు పాటించాలని పండితులు చెబుతున్నారు. శివాలయం లేదా విష్ణు ఆలయ ప్రాంగణంలో నీటితో శుభ్రం చేసి వరిపిండితో ముగ్గు పెట్టాలి. ముగ్గును పసుపు కుంకుమలతో, పూలతో అలంకరించాలి. తరువాత ఉసిరికాయను తీసుకుని, పై భాగంలో గుండ్రంగా తొలిచి, ఆ తర్వాత అందులో నెయ్యిని నింపాలి. ఆ తర్వాత తామర కాడలతో తయారైన వత్తులను వేసి దీపాన్ని వెలిగించాలి. దీపాన్ని పసుపు కుంకుమలతో, అక్షింతలతో అలంకరించాలి.



# కొడంగల్‌లో కొనసాగుతున్న నిర్బంధ కాండ

**హైదరాబాద్, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో నిర్బంధ కాండ కొనసా గుతున్నది. ప్రజాపాలనతో పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ఉద్యమాలను ఉక్కుపాదంతో అణచి వేస్తున్నది. ఫార్మా కంపెనీల కోసం భూముల సేకరణపై వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్లలో ప్రభుత్వం సోమవారం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రణరంగంగా మారింది. కాంగ్రెస్ సర్కార్ మొండిపట్టుతో సహనం నశించిన కర్షకులు కన్నెర్రజేశారు. తమ భూములు గుంజుకునే ప్రయత్నాలపై కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో తిరగబడ్డారు. ఏకంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ సహా ఇతర అధికారులపైకి దండెత్తి దొరికినోళ్లను దొరికినట్టు తరిమికొట్టారు. కడా స్పెషల్ ఆఫీసర్, పరిగి డీఎస్పీని చుట్టుముట్టి మరీ చితకబాదారు. దీంతో అర్ధరాత్రి నుంచే పోలీసు బలగాలు భారీ ఎత్తున లగచర్లను చుట్టుముట్టాయి. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటూ చేస్తూ ఎవరిని అనుతించడం లేదు. ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలో అర్ధరాత్రి నుంచే ఇంటర్నెట్ సేవలు పని చేయడం లేదు. నియోజకవర్గంలోని గిరిజన తండాలు పోలీసుల చక్రబంధంలో విలవిల్లాడుతున్నాయి. మీడియాపై కూడా అంక్షలు విధించారు. అసలు కొడంగల్‌లో ఏం జరుగుతుందోనని లంబాడి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఫార్మా క్లస్టర్లు వ్యతిరేకిస్తే ఇంత దారుణమా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# జగిత్యాల జిల్లాలో రైతుల పోరుబాట

### లాంగ్‌మార్చ్‌కు సిద్ధం

**జగిత్యాల, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

జగిత్యాల జిల్లాలో రైతులు మరోసారి పోరుబాట పడుతున్నారు. రైతు భరోసా, రుణమాఫీ, వరికి బోనస్‌పై కాంగ్రెస్ సర్కారు చేస్తున్న మోసాలను ఎండగట్టేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరించడం, కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను అటకెక్కించడాన్ని నిరసిస్తూ నేడు కోరుట్ల నుంచి జగిత్యాల వరకు లాంగ్‌మార్చ్ చేయడానికి సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం కోరుట్లలో రైతు పాదయాత్రను బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావుతో కలిసి రైతు పాదయాత్రను ప్రారంభించారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల నేతృత్వంలో చేపట్టే ఈ పాదయాత్రలో రైతులు, రైతు కూలీలు, రైతు నాయకులతోపాటు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ మంత్రులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వీధులన్నీ గులాబీ మయమయ్యాయి.



# పోలీసుల అదుపులో 52 మంది

### అధికారులను తరిమికొట్టిన రైతులు

### విచారిస్తున్న పోలీసులు

**వికారాబాద్, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

లగచర్ల ఘటనలో 52 మందిని అదుపులోకి తీసుకున్నామని జిల్లా ఏస్పీ నారాయణరెడ్డి తెలిపారు. అధికారులపై దాడి ఘటనలో కుట్ర కోణంపై విచారణ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అధికారులపై దాడి చేసిన వారిలో సురేష్ కీలకంగా వ్యవహరించారన్నారు. రాజకీయ కోణంలో కూడా విచారణ చేస్తున్నామని, విచారణలో అన్ని తెలుస్తాయన్నారు. కాగా, తమ భూములు గుంజుకునే ప్రయత్నాలపై కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో లగుచర్ల రైతులు తిరగబడ్డారు. ఫార్మా కంపెనీకి భూములు ఇచ్చేది లేదని ఏకంగా కలెక్టర్, అదనపు కలెక్టర్ సహా ఇతర అధికారులపైకి దండెత్తి దొరికినోళ్లను దొరికినట్టు తరిమికొట్టారు. కడా స్పెషల్ ఆఫీసర్, పరిగి డీఎస్పీని చుట్టుముట్టి మరీ చితకబాదారు. దీంతో అర్ధరాత్రి నుంచే పోలీసు బలగాలు భారీ ఎత్తున లగచర్లను చుట్టుముట్టాయి. కరెంటు తీసేసి ప్రతి ఇంటిని జల్లడపట్టారు. అనుమానితులను అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న రిపోర్టర్లు, ఫొటోగ్రాఫర్లను అడ్డుకున్నారు. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటూ చేస్తూ ఎవరిని అనుతించడం లేదు. ఇంటర్నెట్ సేవలను నిలిపివేశారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలో అర్ధరాత్రి నుంచే ఇంటర్నెట్ సేవలు పని చేయడం లేదు. నియోజకవర్గంలోని గిరిజన తండాలు పోలీసుల చక్రబంధంలో విలవిల్లాడుతున్నాయి. మీడియాపై కూడా అంక్షలు విధించారు. అసలు కొడంగల్‌లో ఏం జరుగుతుందోనని లంబాడి సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఫార్మా క్లస్టర్లు వ్యతిరేకిస్తే ఇంత దారుణమా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# భోజనం సరిగ్గా పెట్టడం లేదని రోడ్డెక్కిన విద్యార్థులు

**నాగర్‌కర్నూల్, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

నాగర్‌కర్నూల్ వెల్దండ మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ వసతి గృహం విద్యార్థులు రోడ్డెక్కారు. హాస్టల్‌లో భోజనం సరిగ్గా పెట్టడం లేదని, కనీస వసతులు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం శ్రీశైలం ప్రధాన రహదారిపై బైఠాయించారు. కలెక్టర్ రావాలంటూ, హాస్టల్ వార్డెన్‌ను తొలగించాలంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. విద్యార్థుల ధర్నాతో రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను బుజ్జగించే ప్రయత్నం చేశారు.



# లగచర్ల ఘటనకు సిఎం రేవంత్‌దే బాధ్యత

### అనుచరుడు సురేశ్‌కు భూమి ఉంది కనుకనే పోరాడుతున్నాడు

### కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి

**వికారాబాద్,నవంబర్12తెలుగు వెలుగు:**

వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై, రెవెన్యూ అధికారులపై లగచర్లలో జరిగిన దాడి ఘటనపై కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డి స్పందించారు. లగచర్లలో అధికారులపై దాడిని ఖండిస్తున్నామని, దాడికి కారణం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని నరేందర్ రెడ్డి ఆరోపించారు.



# నేడు పాఠశాలలకు సెలవు

**చెన్నై, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

తమిళనాడు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో నేడు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఐఎండీ హెచ్చరికలు అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. రాజధాని చెన్నై సహా తిరువళ్లూరు, కాంచీపురం, చెంగల్‌పట్టు, కడలూరు, మైలదుత్తురై, నాగపట్నం, తంజావూరు, తిరువారూర్, పుదుక్కోట్టై, రామనాథపురం, విల్లుపురం జిల్లాలతోపాటు పుదుచ్చేరి, కరైకల్ ప్రాంతాల్లో మంగళవారం భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఐఎండీ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. చెన్నై జిల్లా కలెక్టర్ రష్మీ సిద్ధార్థ్ జగాడే.. మహా నగరంలోని అన్ని పాఠశాలలకు నేడు సెలవు ప్రకటించారు.



# తెలంగాణకు వస్తే గొర్రెల వ్యాపారం ఎలా జరుగుతుందో చూడొచ్చు

### 10 మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్‌లోకి తీసుకోలేదా..?

### మల్లిఖార్జున ఖర్గేకు కేటీఆర్ చురకలు

**న్యూఢిల్లీ, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

అణిచివేసేందుకు, ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ప్రధాని మోదీ ఎమ్మెల్యేలను గొర్రెలు కొన్నట్లు కొంటున్నారని కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఖర్గే ఒకసారి తెలంగాణ వచ్చి చూస్తే.. ఇక్కడ గొర్రెల వ్యాపారం ఎంత బాగా నడుస్తుందో చూసి ఆశ్చర్యపోతారని విమర్శించారు. అతి పెద్ద గొర్రెల కొనుగోలుదారుడిని అందించినందుకు కాంగ్రెస్‌కు కృతజ్ఞతలు అంటూ వ్యంగ్యంగా చెప్పారు.బీఆర్ఎస్‌కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలోకి తీసుకున్నారని కేటీఆర్ అన్నారు. వాళ్లలో కొందర్ని కొనుగోలు చేశారని.. మరికొందరిని బెదిరించారని తెలిపారు. కానీ అలా పార్టీ మారిన ఎవరూ కూడా తమ పదవికి రాజీనామా చేయాలని పేర్కొన్నారు. ఆ 10 మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో వారికి కూడా తెలియని దయనీయ పరిస్థితి ఉందని విమర్శించారు. వారిని ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నిలబెట్టి దీనిపై అడగాలని ఖర్గేను డిమాండ్ చేశారు. వాళ్లందరూ కూడా కోర్టులకు, తమ పదవి పోతుందేమోనని గజగజ వణికిపోతున్నారని తెలిపారు. సోమవారం నాడు మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్లిఖార్జున ఖర్గే ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. విపక్షాలను అణిచివేసేందుకు, ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చేందుకు ఎమ్మెల్యే గొర్రెలను కొన్నట్లుగా కొంటున్నారని ఆరోపించారు. నలుగురు వ్యక్తులు ( మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ) నలుగురు కలిసి దేశాన్ని నడిపిస్తున్నారని విమర్శించారు. మోదీ అబద్దాల కోరు అని.. తన వాగ్దానాలను ఎప్పుడూ నెరవేర్చలేదని అన్నారు.



# ఇద్దరు ఐఏఎస్ ఆఫీసర్ల సస్పెన్షన్

**తిరువనంతపురం, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

ఇద్దరు ఐఏఎస్ ఆఫీసర్లను కేరళలోని విజయన్ ప్రభుత్వం సస్పెండ్ చేసింది. పరిశ్రమలు, వాణిజ్య శాఖ డైరెక్టర్ కే గోపాలకృష్ణన్, వ్యవసాయ అభివృద్ధి, రైతు సంక్షేమాభివృద్ధి ప్రధాన కార్యదర్శి ఎన్ ప్రశాంత్‌పై క్రమశిక్షణా చర్యల కింద వేటు వేశారు. మతం ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగుల వాట్సాప్ గ్రూపును గోపాలకృష్ణన్ నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఓ సీనియర్ అధికారిపై ఆరోపణలు చేసి తీవ్రంగా విమర్శించిన ఘటనలో ప్రశాంత్‌పై చర్యలు తీసుకున్నారు. ప్రధాన కార్యదర్శి శారద మురళీధరన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా కేరళ సీఎం పినరయి విజయన్ ఈ చర్యలు తీసుకున్నారు.2013 బ్యాచ్ ఆఫీసర్ అయిన గోపాలకృష్ణన్.. మల్లు హిందూ ఆఫీసర్స్ పేరుతో ఓ వాట్సాప్ గ్రూపు నడుపుతున్నారు. అయితే తన ఫోక్ హ్యాక్ అయినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఫోరెన్సిక్ నిపుణులు మాత్రం ఆ ఫోన్ హ్యాక్ కాలేదని నిర్ధారించారు. వివాదం నేపథ్యంలో ఆ ఫోన్‌ను ఫార్మాట్ చేసినట్లు గుర్తించారు. అదనపు కార్యదర్శి ఏ జయతిలక్‌పై ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టిన 2007 బ్యాచ్ ఆఫీసర్ ప్రశాంత్‌పై చర్యలు తీసుకున్నారు. సీనియర్ ఆఫీసర్ ఓ సైకో అంటూ ఆయన ఆ పోస్టులో ఆరోపించారు.





# మట్టి దిబ్బలు కూలి నలుగురి మృతి

**లక్నో, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

ఇంటి గోడలకు పూసేందుకు బంకమట్టి కోసం పోయిన మహిళలు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. మట్టిని సేకరిస్తుండగా ఒక్కసారిగా మట్టిదిబ్బ కుప్పకూలి మీద పడటంతో నలుగురు మహిళలు మరణించారు. మరో ఐదుగురు మహిళలకు గాయాలయ్యాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాస్‌గంజ్ జిల్లాలోని మోహన్‌పురా గ్రామంలో మంగళవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. మోహన్‌పురా గ్రామానికి చెందిన కొందరు మహిళలు ఇంటి గోడలకు పూసేందుకు బంకమట్టి కోసం ఆ గ్రామ శివార్లలోని బాయి ఒడ్డున ఉన్న మట్టిదిబ్బ దగ్గరికి వెళ్లారు. అక్కడ మట్టిని సేకరిస్తుండగా ఒక్కసారిగా మట్టిదిబ్బ కుప్పకూలి మహిళల మీదపడింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు, స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. మట్టిని తొలగించి మొత్తం 9 మంది మహిళలను బయటికి తీశారు. వారిని వెంటనే చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. వారిలో నలుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. గాయాలతో ఉన్న మిగతా ఐదుగురికి చికిత్స అందిస్తున్నారు. మట్టిదిబ్బ నిర్లక్ష్యంగా వదిలేసి నలుగురి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకుంటామని కాస్‌గంజ్ జిల్లా కలెక్టర్ తెలిపారు. ఘటనపై యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్ విచారం వ్యక్తం చేశారు.



# గిరిజనులపై దాడుల చేయడం దుర్మార్గం

## మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

**మహబూబాబాద్, నవంబర్ 12 తెలుగు వెలుగు:**



సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గ కొడంగల్‌లోని లెగచెర్లలో గిరిజనులపై పోలీసులు దాడులు చేయడం అమానుషమని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో 13వేల ఎకరాల భూమి ఉండగా, ఇక్కడ కాదని కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఫార్మా కంపెనీ తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి ఎందుకు ఆరాటపడుతున్నారని ఆమె ప్రశ్నించారు. పచ్చని పొలాల మధ్య ఫ్యాక్టరీ పెట్టడం వల్ల పొల్యూషన్‌తో చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఇబ్బంది వాటిల్లుతుందని నిన్న అధికారులు పోతే రైతులు అడ్డగించారన్నారు. రైతుల బాధలను అర్థం చేసుకోకుండా అర్ధరాత్రి పోలీసులు వేల సంఖ్యలో వెళ్లి గిరిజనులను అరెస్టు చేసి కొట్టడాన్ని కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తు న్నాం. నీ సొంత నియోజకవర్గంలోనే రైతులను మెప్పించలేని రేవంత్ రెడ్డి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలను ఎలా మెప్పిస్తారని ఆమె సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజలు చేసుకున్న పాపమా అని నిలదీశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్న సీఎం రేవంత్‌పైనే కేసులు పెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత 11 నెలల కాలంలో ఇప్పటికీ 25 సార్లు ఢిల్లీ వెళ్లారని, ఆరోపించారు. ప్రజల సమస్యలు పక్కకు పెట్టి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి, ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చెక్కర్లు కొట్టడమే సరిపోతుందని విమర్శించారు. ఇప్పటికైనా లగచర్లలోని గిరిజన రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు.

# బీజేపీ సభలో జేబుదొంగల చేతివాటం...

పర్సు పోగొట్టుకున్న మిథున్ చక్రవర్తి

ఝార?ండ్ లో ఎన్నికల ప్రచారానికి వచ్చిన మిథున్ చక్రవర్తి

నిర్సా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి తరపున ప్రచారం

సభలో మిథున్ పర్సు కొట్టేసిన జేబుదొంగలు

తీవ్ర నిరాశతో సభ నుంచి వెళ్లిపోయిన మిథున్

**తెలుగు వెలుగు ప్రతినిధి**

ప్రముఖ సినీ నటుడు, బీజేపీ నేత మిథున్ చక్రవర్తికి ఝార?ండ్ లో చేదు అనుభవం ఎదురైంది. నిర్సా అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి తరపున మిథున్ చక్రవర్తి ప్రచారానికి వచ్చారు. ఆయితే ఆయన పాల్గొన్న సభలో జేబుదొంగలు చేతివాటం ప్రదర్శించారు. ఈ క్రమంలో, మిథున్ జేబులో ఉండాల్సిన పర్సు మాయమైంది. తన పర్సు పోయిందన్న విషయాన్ని మిథున్ చక్రవర్తి సభ నిర్వాహకులకు తెలియజేశారు. దాంతో, నిర్వాహకులు పలుమార్లు మైక్ లో ప్రకటించారు. "మిథున్ చక్రవర్తి పర్సు ఎవరు తీసుకున్నారో దయచేసి తిరిగి ఇవ్వండి" అంటూ విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకపోయింది. తీవ్ర నిరాశకు గురైన మిథున్ చక్రవర్తి నిర్ణీత సమయం కంటే ముందు సభ నుంచి వెళ్లిపోయారు.



# టీటీడీ చైర్మన్ అవ్వాలనే కోరిక అప్పట్నించే ఉంది:

బీఆర్ నాయుడుఇటీవల టీటీడీ చైర్మన్ గా నియమితుడైన బీఆర్ నాయుడు

కొన్ని రోజుల కిందటే పదవీ బాధ్యతల స్వీకరణ

చంద్రబాబు, లోకేశ్, పవన్ లకు కృతజ్ఞతలు తెలుపుకున్న నాయుడు

**తెలుగు వెలుగు ప్రతినిధి**



టీవీ5 చానల్ అధినేత బీఆర్ నాయుడు ఇటీవలే తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ గా నియమితులయ్యారు. కొన్నిరోజుల కిందటే ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ నేపథ్యంలో, ఓ మీడియా చానల్ బీఆర్ నాయుడును ప్రత్యేకంగా ఇంటర్వ్యూ చేసింది. తాను ఎంతగానో ఇష్టపడే శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి కీలక పదవిని తాను చేపట్టిన విషయం ఊహకు అందడంలేదని బీఆర్ నాయుడు అన్నారు. ఆ అనుభూతిని మాటల్లో వర్ణించలేనని తెలిపారు. ముఖ్యంగా చంద్రబాబుకు, నారా లోకేశ్ కు, పవన్ కల్యాణ్ కు, మిగిలిన ఎన్డీయే పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని వెల్లడించారు. టీటీడీ చైర్మన్ పదవిపై తాను ఆశపడిన మాట వాస్తవమేనని అన్నారు. జీవితంలో ఒక్కసారైనా టీటీడీ చైర్మన్ అవ్వాలి, దేవుడికి సేవ చేయాలని కోరుకున్నానని తెలిపారు. కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పటినుంచి తనలో ఈ కోరిక ఉందని, అప్పట్లో ప్రయత్నం కూడా చేశానని, కానీ ఫలించలేదని బీఆర్ నాయుడు వివరించారు. చంద్రబాబును ఒకటిన్నర ఏడాది కింద స్వయంగా అడిగానని వెల్లడించారు. "అన్నా... టీటీడీ చైర్మన్ గా సేవ చేయాలని ఉంది అని చంద్రబాబుకు వివరించాను. 40 ఏళ్ల నుంచి ప్రతి విషయంలో మీతో ఉన్నాను... ఇంతవరకు మిమ్మల్ని ఏమీ అడగలేదు... నాకొక అవకాశం ఇస్తే బాగుంటుంది అన్నాను. దాంతో చంద్రబాబునాయుడు కొంతసేపు ఆలోచించి... సానుకూలంగా స్పందించారు. ఆ పదవికి మీరు అర్హులు అని అన్నారు. ఇక ఎన్నికలు అయిపోయాక జూన్ 29న వెళ్లి కలిశాను. టీటీడీ చైర్మన్ పదవిపై మీరు హామీ ఇచ్చారు... అని ఆయనకు గుర్తుచేశాను. నేను మాటిచ్చాను కదా... తప్పకుండా చేస్తానన్నారు. ఇచ్చిన మాట ప్రకారం నన్ను టీటీడీ చైర్మన్ ను చేశారు" అని వివరించారు.

**దర్శనాలపై ఆసక్తికర వ్యాఖ్యలు**

తిరుమల శ్రీవారి దర్శనాలపై టీటీడీ నూతన చైర్మన్ బీఆర్ నాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రద్దీ సమయాల్లో భక్తులను ఓ కంపార్ట్ మెంట్ లో వేసి 30 గంటల పాటు లాక్ చేయడం, ఆ తర్వాత దర్శనానికి వదిలి, కేవలం కొన్ని సెకన్ల పాటే దేవుడ్ని చూసే అవకాశం కల్పించడం సరికాదని అభిప్రాయపడ్డారు. అన్ని గంటలు ఎదురుచూసిన భక్తుడు మహా లఘు దర్శనంలో భాగంగా కొన్ని సెకన్ల పాటు దేవుడ్ని చూసి ఏం సంతృప్తి చెందుతాడని అన్నారు. ఆ విధంగా అయితే... ఒకసారి తిరుమల వచ్చిన భక్తులు మళ్లీ రారని అన్నారు. అందుకే కనీసం 20 సెకన్లు పాటు అయినా భక్తులకు దర్శనాలు కల్పించాలన్నది తన ఉద్దేశం అని బీఆర్ నాయుడు వెల్లడించారు. ఇక వీఐపీ భక్తులకు దర్శనాలు గంట, గంటన్నర మాత్రమేనని, మిగిలిన రోజంతా సామాన్య భక్తులకే దర్శన అవకాశం కల్పిస్తున్నట్టు తెలిపారు.

# కాలుష్య కోరల్లో చిక్కుకున్న ఢిల్లీ

## అధ్వాన స్థితికి చేరుకున్న గాలిలో నాణ్యత

**న్యూఢిల్లీ, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య కోరల్లో చిక్కుకుంది. గత కొన్ని రోజులుగా ఇక్కడ వాయు కాలుష్యం తీవ్రస్థాయిలో ఉంది. గాలి నాణ్యత సూచీ అధ్వాన స్థితిలో నమోదవుతోంది. మంగళవారం ఉదయం కూడా గాలి నాణ్యత అధ్వానంగా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో ఢిల్లీలో గాలి నాణ్యత 355గా నమోదైంది. అశోక్ విహార్ వద్ద 367, ద్వారకా సెక్టార్ 8 వద్ద 390, డీటీయూ వద్ద 366, జహంగిరిపురిలో 417, లోధి రోడ్డులో 313, ముండ్కాలో 404, నజఫ్‌గఢ్‌లో 355, నరేలాలో 356, ఆనంద్ విహార్‌లో 403, ప్రతాప్‌గంజ్‌లో 371, పూసాలో 320, ఆర్‌కే పురంలో 365, రోహిణిలో 415, షాదీపూర్‌లో 359, వివేక్ విహార్‌లో ఏక్యూఐ లెవల్స్ 385గా నమోదయ్యాయి. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తుండటంతో రాజధాని వాసులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. శ్వాస తీసుకోవడం వంటి అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో రాజధానిలో కాలుష్య స్థాయిలు ప్రమాదకరంగా మారుతుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితికి దీర్ఘకాలిక పరిష్కారాన్ని చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. 'గత 25 ఏళ్లుగా ఢిల్లీలోనే ఉంటున్నాను. ఇటీవలే కాలంలో రాజధానిలో కాలుష్యం తీవ్రమవుతోంది. ప్రభుత్వం క్రాకర్స్‌పై మాత్రమే ప్రధానంగా దృష్టి పెడుతోంది. అయితే, దీనికి ప్రధాన కారణం సమీప రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడమే' అని కర్తవ్య పథ్ వద్ద వరుణ్ అనే వ్యక్తి అన్నారు. మరో ఢిల్లీ నివాసి అంకిత్ సచ్‌దేవా మాట్లాడుతూ.. రాజధానిలో సౌకర్యాల కోసం ప్రభుత్వానికి పన్నులు కడుతున్నామన్నారు. అయినప్పటికీ ఈ పరిస్థితి ఉందన్నారు. నగరంలో కాలుష్య నివారణకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాలి



నాణ్యత సున్నా నుంచి 50 మధ్య ఉంటే బాగా ఉన్నట్టు అర్థం. 51 నుంచి 100 వరకు ఉంటే సంతృప్తికరమైనదని, 101 నుంచి 200 వరకు ఉంటే మితమైన నాణ్యత, 201 నుంచి 300 ఉంటే తక్కువ నాణ్యత అని, 301 నుంచి 400 వరకు ఉంటే చాలా పేలవమైనదని, 401 నుంచి 500 ఉంటే ప్రమాదకరస్థాయిగా పరిగణిస్తారు. అయితే, గత కొంతకాలంగా ఢిల్లీలో గాలి నాణ్యత ప్రమాదకరంగా మారుతోన్న విషయం తెలిసిందే. పొరుగు రాష్ట్రాల్లో పంట వ్యర్థాలను తగలపెట్టడానికి తోడు.. మంచు రాజధానిని కమ్మేయడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. కాలుష్య నియంత్రణకు పాలకులు ఎన్ని చర్యలు చేపట్టినా ఫలితం ఉండటం లేదు. రోజురోజుకూ గాలి నాణ్యత క్షీణిస్తోంది. ఈ కారణంగా నగర వాసులు తీవ్ర అనారోగ్య సమసల్యకు గురికావాల్సి వస్తోంది.

# నాసిరకం, నకిలీ మెడిసిన్ తయారీపై నజర్

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ దవాఖాన్లకు పంపిణీ చేసే మెడిసిన్ కొనుగోలు విషయంలో టీజీఎంఎస్ఐడీసీకి అవసరమైన సహకారాన్నిడ్రగ్ కంట్రోల్ అథారిటీ అందించాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీకి మెడిసిన్ సప్లై చేసే సంస్థల మానుఫాక్చరింగ్ యూనిట్స్‌ను డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, ర్యాండమ్ గా మెడిసిన్ శాంపిల్స్ సేకరించి టెస్ట్ చేయాలని ఆదేశించారు. మెడిసిన్ ప్రొక్యూర్‌మెంట్‌కు ముందు తర్వాత కూడా ఈ పక్రియ కొనసాగించాలన్నారు. నిబంధనలు పాటించక పోయినా, నాసిరకం మెడిసిన్ అని తేలినా, ఆయా సంస్థలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని సూచించారు. ఫార్మా సంస్థలు ఉన్న చోట అదనంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను నియమించాలన్నారు. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న అంశంలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణకు కలెక్టరేట్లలో కంప్లైంట్ సెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం, డ్రగ్ కంట్రోల్ అథారిటీ అధికారులు, తెలంగాణ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ అధికారులతో వెంగళరావునగర్‌లోని డీసీఏ ఆఫీసులో మంత్రి రాజ నర్సింహ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెడిసిన్‌కు సంబంధించిన ఫిర్యాదుల స్వీకరణ, ఆకస్మిక తనిఖీల కోసం స్టేట్ విజిలెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ ఏడాది 21,639 తనిఖీలు నిర్వహించి, 3416 సంస్థలపై(మెడికల్ షాప్స్, మానుఫాక్చరింగ్ యూనిట్స్) యాక్షన్ తీసుకున్నామని డీసీఏ అధికారులు మంత్రికి తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్ ఒక్కటే ఉందని, దీనివల్ల ఎక్కువ సాంపిల్స్‌ను టెస్ట్ చేయలేకపోతున్నామని అధికారులు మంత్రికి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో(1956) ప్రారంభమైన ఈ ల్యాబులో నెలకు గరిష్టంగా 400 సాంపిల్స్ మాత్రమే పరీక్షించ గలుగుతున్నామని వివరించారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 3255 సాంపిల్స్ మాత్రమే టెస్ట్ చేయగలిగామని తెలిపారు. 2014 నాటికి సుమారు 20 వేల మెడికల్ షాపులు ఉంటే, ఇప్పుడు 45 వేలకు పెరిగాయని.. కానీ, గత పదేండ్లలో కొత్తగా డ్రగ్ టెస్టింగ్ ల్యాబ్స్ రాలేదని, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచలేదన్నారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా కొత్త ల్యాబులను ఏర్పాటు చేస్తామని మంత్రి అధికారులకు తెలిపారు. హైదరాబాద్‌లో ప్రస్తుతం ఉన్న ల్యాబ్ ఆధునీకరణ, కొత్తగా 4 ల్యాబుల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మషల్కర్ కమిటీ సిఫారసులకు అనుగుణంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 71 మంది డ్రగ్



ఇన్‌స్పెక్టర్లు మాత్రమే ఉన్నారని, కనీసం 150(అడిషనల్‌గా ఇంకో 80 పోస్టులు) మంది అవసరం అని అధికారులు మంత్రికి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారితో చర్చించి అవసరమైనమేర పోస్టులు మంజూరు చేయిస్తామని మంత్రి తెలిపారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లను వారు పనిచేస్తున్న ఏరియాకే పరిమితం చేయొద్దని, ర్యాండమ్‌గా ఇతర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల పరిధిలోని సంస్థల్లో తనిఖీలకు పంపించాలని డీజీ కమలాసన్‌రెడ్డిని మంత్రి ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో కోఆర్డినేట్ చేసుకోవాలన్నారు. మెడిసిన్ ధరలు, నాణ్యత విషయంలో నిబంధనలు ఉల్లఘించే హస్పిటళ్ల సమాచారాన్ని డీఎంహెచ్‌వోలకు అందజేయాలని, ఆయా హాస్పిటళ్లపై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. హాబిట్ ఫార్మింగ్ డ్రగ్స్‌ను(మత్తును కలిగించే మెడిసిన్) విచ్చలవిడిగా అమ్ముతున్నవారిపై నిఘా పెట్టాలని మంత్రి సూచించారు. టీజీఎంఎస్ఐడీసీ పరిధిలో ఉండే సెంట్రల్ మెడికల్ స్టోర్స్‌ను కూడా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తనిఖీ చేయాలని, అక్కడ మెడిసిన్ సరియైన విధానంలో భద్రపరుస్తున్నారో, లేదో చెక్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేషెంట్లకు నాణ్యమైన మెడిసిన్ అందించేలా డీసీఏ, టీజీఎంఎస్ఐడీసీ చర్యలు ఉండాలన్నారు. సమావేశంలో హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చొంగ్తూ, డీసీఏ డీజీ విబి. కమలాసన్‌రెడ్డి, టీజీఎంఎస్ఐడీసీ ఎండీ హేమంత్ సహదేవరావు, డీసీఏ జాయింట్ డైరెక్టర్ జి. రాందాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తరప్రదేశ్‌లోని ఇటావాలో దారుణం

భార్య, ఇద్దరు, కుమార్తెలు, ఒక కుమారుడికి విషం ఇచ్చిన వ్యక్తి

**లక్నో, నవంబర్ 12 తెలుగు వెలుగు:**

ఉత్తరప్రదేశ్‌లోని ఇటావాలో దారుణం జరిగింది. ఓ జ్యులరీ వ్యాపారి.. నలుగురు కుటుంబ సభ్యులకు విషం ఇచ్చి చంపాడు. ముకేశ్ వర్మ అనే వ్యక్తి తన భార్యకు, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడికి విషం ఆహారం ఇచ్చాడు. నలుగుర్ని చంపిన తర్వాత రైలు కింద పడి ఆత్మహత్య చేసుకోబోయాడు. అయితే అతన్ని ఆర్పీఎఫ్ సిబ్బంది రక్షించింది. ఈ విషాద ఘటన వివరాల్లోకి వెళ్తే.. భార్య, కూతుళ్లను చంపిన జ్యులర్ ముకేశ్ కుమార్ .. వాళ్ల ఫోటోలను తన వాట్సాప్ స్టేటస్‌లో అప్‌లోడ్ చేశాడు. ఆ స్టేటస్‌ను ఇతర కుటుంబసభ్యులు వీక్షించారు. ఆ తర్వాత ఇంట్లోని రూముల్లో వాళ్ల మృతదేహాలను గుర్తించారు. భార్య రేఖ, కుమార్తెలు భవ్య (22), కావ్య (17), అభిషిత్ (12) శవాలు.. నాలుగు అంతస్థుల భవనంలోని ఓ రూమ్‌లో లభించాయి. ఆ బిల్డింగ్‌లోనే తన సోదరులతో కలిసి జ్యులర్ ముకేశ్ కుటుంబం నివసిస్తోంది. కుటుంబసభ్యులతో తగాదా రావడం వల్లే ముకేశ్ వర్మ తన భార్య, పిల్లలను హతమార్చినట్లు తెలుస్తోంది. కుటుంబాన్ని చంపిన తర్వాత రైల్వే స్టేషన్ వద్ద మరుదార్ ఎక్స్‌ప్రెస్ కింద పడి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నం చేశాడతను. ముకేశ్‌కు స్వల్ప గాయాలైనట్లు పోలీసులు చెప్పారు. కుటుంబసభ్యుల మృతదేహాలను పోస్టుమార్టమ్‌కు పంపినట్లు తెలిపారు. సోమవారం రాత్రి పది గంటల సమయంలో విషపూరిత పదార్థాన్ని భార్యా, పిల్లలకు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఫోరెన్సిక్ బృందాలతో కలిసి ఎస్పీ అభయనాథ్ త్రిపాఠి దర్యాప్తు నిర్వహించారు. ఢిల్లీలో ముకేశ్ గోల్డ్ ట్రేడింగ్ చేస్తుంటాడు. దీంతో అతను ప్రతి వారానికి ఒకసారి ఢిల్లీ వెళ్లి వస్తుంటాడు. అతని పెద్ద కూతురు భవ్య కూడా ఢిల్లీలో చదువుతోంది. ఆమె దివాళీ కోసం ఇంటికి వచ్చింది. కావ్య మాత్రం 12వ గ్రేడ్ చదువుతోంది. పెద్ద కూతురు భవ్య మొదటి భార్యకు జన్మించింది. ఆమె పెళ్లి అయిన రెండేళ్లకు మరణించింది. ఆ తర్వాత రెండవ భార్యతో ఇద్దరు పిల్లలను కన్నాడతను.



# కులగణనలో 75 ప్రశ్నలు అవసరమా

మొదటి పేజీ తరువాయి

కానీ దీనికి 75 ప్రశ్నలు అవసరమా? అని ప్రశ్నించారు. యాప్ రూపొందిస్తే ఎవరి ఫామ్ వాళ్లే పూర్తి చేస్తారన్నారు. వ్యక్తిగత ఆస్తులు, అప్పులు, బ్యాంకు లావాదేవీలు ప్రభుత్వానికి ఎందుకన్నారు. అయితే గణన ద్వారా రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడినవారిని ప్రోత్సహించవచ్చని.. సూచించారు. వికారాబాద్ జిల్లాలో కలెక్టర్, అధికారులపై గ్రామస్థులు ఆవేదనతో దాడి చేశారని.. తమ భూములు పోతాయనే ఆవేదనతోనే వారు అధికారులను అడ్డుకున్నారన్నారు. ఇకపోతే రాజకీయాల్లో దుష్ట సంస్కృతిని ప్రధాని మోదీ తీసుకొచ్చారని నారాయణ విమర్శించారు. జమిలి ఎన్నికలపై ఉన్న దృష్టి దేశ సమస్యలపై లేదని అన్నారు. ధరలు, నిరుద్యోగంపై ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. జమిలి కోసమే మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలను ఆయన ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని చెప్పారు. ఆ రెండు రాష్ట్రాల్లో గెలిస్తే జమిలి ఎన్నికల దిశగా వెళ్లాలని మోదీ చూస్తున్నారన్నారు. ఆ ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థకు విరుద్ధమని చెప్పారు. మఖ్దూం భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహారాష్ట్రలో కూటమి పొత్తులో భాగంగా ఒక స్థానంలో పోటీ చేస్తున్నామని.. ఝార్ఖండ్‌లో ఒంటరిగా బరిలో నిలిచామని నారాయణ తెలిపారు. వైకాపా అధ్యక్షుడు జగన్ (జా ఏజీణజీని) 12 ఏళ్లుగా బెయిల్‌పై ఉన్నారన్నారు. కోర్టులకు కూడా ఆయన వెళ్లడం లేదని ఆక్షేపించారు. మోదీ, అమిత్‌షా సహకారంతోనే జగన్ బయట ఉన్నారని ఆరోపించారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం

## పలు జిల్లాలకు వర్ష సూచన

**అమరావతి,నవంబర్12తెలుగు వెలుగు:**

బంగాళఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా రూపాంతరం చెందిందని.. దీని ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. అల్పపీడన ప్రభావంతో పశ్చిమగోదావరి, వైఎస్సార్, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, కృష్ణ, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలోని పలు ప్రాంతాల్లో వర్షాలు దంచికొడతాయని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అలాగే కర్నూలు, అనంతపురం, సత్యసాయి జిల్లాలోని పలు ప్రాంతాల్లో అల్పపీడనం కారణంగా తేలికపాటి వర్షాలు పడొచ్చని అంచనా వేశారు. వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. ఇప్పటికే నిండుకుండల్లా ఉన్న చెరువులు, నదులు, రిజర్వాయర్ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, సముద్ర తీర ప్రాంతాల్లో మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. వాతావరణ కేంద్ర హెచ్చరికల నేపథ్యంలో సహాయక బృందాలు.. ఎన్డీఆర్ఎఫ్ టీమ్ లను ప్రభుత్వం అప్రమత్తం చేసింది.

Editor: Gunnala Anil Reddy Address: Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy (Dist) Telangana
Cell: 9705043131, 9948462690